RNI : TGTEL/25/A1015

# నేటి సత్యం

రంగారెడ్డి: ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 150 బుధవారం 19-6-2025 పేజీలు : 08

## విలేకరులు కావలెను

నేటి సత్యం పేపర్లో. పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

# నాలుగుచోట్ల ఆధునిక గోశాలలు

- వేములవాడ, యాదగిరిగుట్ట, ఎనికేపల్లి, పశుసంవర్ధక వర్సిటీలో అత్యాధునిక గోశాలల నిర్మాణం
- వేములవాడలో వంద ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల
- రాష్ట్రంలో గోరక్షణకు సమగ్ర పాలసీ అధ్యయనానికి ముగ్గురు అధికారులతో కమిటీ
- కమిటీ సభ్యులుగా సబ్యసాచి ఘోష్, శైలజారామయ్యర్, రఘునందన్‌రావు
- సమీక్షా సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి సిఎంకు గో సంరక్షణ అప్రోచ్ పేపర్



హైదరాబాద్: రాష్ట్రంలోగో సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం వివిధ రాష్ట్రాల్లోని విధానాల అధ్యయనానికి ముగ్గురు అధికారులతో ఒక కమిటీని సిఎం నియమించారు. పశు సంవర్ధక శాఖ ప్ర త్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్య ర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రా వులతో కూడిన కమిటీ ఈ విషయంలో లోతైన అధ్యయనం చేయాలని సిఎం ఆదేశించారు. రా ష్ట్రంలో గో సంరక్షణపై సిఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సాయంత్రం తన నివాసంలో సమీక్ష ని ర్వహించారు. మన సంస్కృతీలో గోవులకు ఉ న్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోవుల సంరక్షణే ప్రధానంగా విధానాల రూపకల్పన ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

భక్తులు గోశాలలకు పెద్ద సంఖ్యలో గోవులు దానం చేస్తున్నారని, స్థ లాభావం, ఇతర సమస్యలతో అవి తరచూ మృ త్యువాత పడుతున్నాయని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితులను అధిగమించి గోవుల సంరక్షణే ధ్యేయంగా తొలుత రాష్ట్రంలోని నా లుగు ప్రదేశాల్లో ఆధునిక వసతులతో గోశాలలు నిర్మించాలని సిఎం సూచించారు. ప్రముఖ దేవస్థానాల ఆధ్వర్యంలో కోడె మొక్కులు చెల్లించే వే ములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశు సంవర్ధక శాఖ వి శ్వ విద్యాలయం సమీపంలో విశాల ప్రదేశాల్లో తొలుత గోశాలలు నిర్మించాలని సిఎం సూచించారు. భక్తులు అత్యధిక భక్తిశ్రద్ధలతో సమర్పిం చే కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనపర్చాలని సిఎం సూచించారు. వేములవాడ సమీపంలో వంద ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల ఉండాలని సిఎం తెలిపారు. గో సంరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతటి వ్యయానికైనా వెనుకాడదని సిఎం స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్రంలో గోశాలల నిర్వహణకు సంబంధించిన అప్రోచ్ పేపర్‌ను అధికారులు సిఎంకు అందజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, శ్రీనివాసరాజు, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, హెచ్‌ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇరాన్ లొంగిపో

- ఖమేనీ ఎక్కడ నక్కాడో మాకు తెలుసు ప్రస్తుతానికి ఆయనను చంపాలనుకోవడం లేదు
- ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక
- మరింతతీవ్రమైన ఇరాన్‌ఇజ్రాయెల్ యుద్ధం ఇజ్రాయెల్ దాడిలో ఖమేనీ సన్నిహితుడు అలీషన్మాదీ హతం
- ఇజ్రాయెల్ గూఢచార విభాగం మొస్సాద్ కేంద్రకార్యాలయంపై ఇరాన్ క్షిపణులవర్షం

2లో

## ఇది హేయమైన చర్య



2

## ఫోన్ ఇవ్వాల్సిన అవసరం లేదు



2లో

- ఫార్ములా ఈకార్ రేసు కేసులో కెటిఆర్‌కు న్యాయవాదుల సలహా కోర్టు తీర్పు లేకుండా విచారణకు వ్యక్తిగత ఫోన్లు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ
- ఈకార్ రేసు ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమం ఇందులో వ్యక్తిగతంగా కెటిఆర్ పాత్ర నామమాత్రమని వివరణ
- మొబైల్ ఫోన్లు అడిగే హక్కు ఎసిబికి లేదని తేల్చిన లాయర్లు



2లో

## ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్లు, క్షిపణుల దాడి: 15 మంది మృతి

## టెహ్రాన్‌ను ఖాళీ చేస్తున్న జనం



టెహ్రాన్ నగరాన్ని తక్షణమే ఖాళీ చేయాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతాలో హెచ్చరించడం, మరో వైపు ఇరాన్ గగనతలం పూర్తిగా తమ అధీనంలో ఉందంటూ ఇజ్రాయెల్ ప్రకటించిన నేపథ్యంలో జనం పెద్ద సంఖ్యలో నగరాన్ని వీడి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. మంగళవారం తెల్లారే సమయానికే టెహ్రాన్‌లోని పాతబస్తీ ప్రాంతమంతా ఖాళీ అవుతున్నట్లు కనిపిస్తోంది. నగరంలోని చాలా దుకాణాలు మూతతపడ్డాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా నగరంలోని పురాతన గ్రాండ్ బజార్ ౽



## టార్గెట్ అరవింద్

-ఆయన నిర్వహించినవిదేశీ, స్వదేశీ పర్యటనల వివరాలనుసేకరిస్తున్న ప్రభుత్వం

-గత ప్రభుత్వంలోఅనేకమార్లు టర్కీ, సింగపూర్,థాయ్‌లాండ్‌లకుటూర్

-జిఎడి,ఇంటెలిజెన్స్‌లనుంచి నివేదికలు కోరిన సర్కార్

గత-ప్రభుత్వంలో ఆయనచేసిన అవినీతిపై సమాచార సేకరణ

## బనకచర్లపై అఖిలపక్షం

-సచివాలయంలో ఎంపిల సమావేశం హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకూ ఆహ్వానం

- అన్ని పార్టీల లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు మంత్రి ఉత్తమ్ లేఖలు బనకచర్లనువ్యతిరేకిస్తూ కేంద్రానికి రాసిన లేఖలను జత చేసిన మంత్రి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్న మంత్రి ఉత్తమ్



2

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
బుధవారం 18 జూన్ 2025

# ఇది హేయమైన చర్య

హైదరాబాద్ :బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా ఆయన మంగళవారం జూ బ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు.అనంతరం మహేష్‌కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీ య నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సిఎం, కెటిఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని అన్నారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా ఉండలనే చెడు ఆలోచనతో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ కదలికలు అన్నీ ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమని పేర్కొన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టబెట్టి తమ ఫోన్లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. కెటిఆర్ ఇప్పుడు తాము నీతివంతులం, నిజాయితీపరులమని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని, తమ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూశారని ఆరోపించారు.నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమం అని పేర్కొన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# ఇరాన్ లొంగిపో

వాషింగ్టన్: ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అల్ ఖమేనీ రహస్య ప్రదేశంలో దాక్కున్నట్లు వార్తల వచ్చిన విషయం తెలిసిందే. ఖమేనీ మట్టుబెడితే తప్ప తమ రెండు దేశాల మధ్య యుద్ధం ఆగదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సైతం తాజాగా ప్రకటించడం విదతమే. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఖమేనీ ఎక్కడ దాగి ఉన్నాడో అమెరికాకు తెలుసు. అయితే ప్రస్తుతానికయితే ఆయనను హతమార్చాలని అనుకోవడం లేదు. ఆయన ఓ ఈజీ టార్గెట్ , ప్రస్తుతానికయితే అక్కడ సురక్షితంగా ఉన్నారు' అని అన్నారు. 'అయితే క్షిపణులు సామాన్య పౌరులను బలి తీసుకోవడాన్ని సైతం మేము కోరుకోవడం లేదు. మా ఓపిక తగ్గిపోతోంది. మీరు ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకువచ్చినందుకు థ్యాంక్స్' అని అన్నారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ మీడియా మంగళవారం ఓ పోస్టును ఉంచారు. అంతేకాదు ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.కెనడాలో జరుగుతున్న జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సు నుంచి తాను త్వరగా వైదొలగడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ప్లాట్ ఫాం 'ట్రూత్ సోషల్' లో ఒక పోస్టు పెట్టారు. తన నిష్క్రమణపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ ఖండించారు. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ప్రయత్నం కోసమే ట్రంప్ అర్ధంతరంగా వెళ్లిపోతున్నారని మాక్రాన్ వ్యాఖ్యానించారు. అయితే, మాక్రాన్ చెప్పిన కారణం సరికాదని, అసలు విషయం వేరే ఉందని ట్రంప్ వివరించారు. "ప్రచారం కోసమే పాకులాడే ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, నేను జీ7 సదస్సు నుంచి వాషింగ్టన్ డీసీకి తిరిగి వెళ్లింది ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ కోసమేనని తప్పుగా చెప్పారు. అది పూర్తిగా అవాస్తవం! నేను వాషింగ్టన్‌కు ఎందుకు వెళ్తున్నానో ఆయనకు తెలియదు, కానీ అది కచ్చితంగా కాల్పుల విరమణకు సంబంధించినది కాదు. అంతకంటే చాలా పెద్ద విషయం. ఉద్దేశపూర్వకంగానో కాదో తెలియదు కానీ, ఇమ్మాన్యుయేల్ ఎప్పుడూ తప్పుగానే చెబుతారు. వేచి చూడండి!" అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు.

# ఫోన్ ఇవ్వాల్సిన అవసరం లేదు

హైదరాబాద్: ఫార్ములా ఈ విచారణ సందర్భంగా ఎసి బికి కెటిఆర్ మొబైల్ ఫోన్లతో పాటు ల్యాప్‌టాప్ ఇవ్వాలన్న అంశంపై ఆయ న న్యాయవాదులతో కలిసి చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ప్రస్తుతం న డుస్తున్న విచారణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో నిర్వహించిన క్రీడా కార్యక్ర మానికి సంబంధించినదని, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాత రేసు నిర్వహణ పూర్తిగా అధికార యంత్రాంగం ద్వారా సాగిందని కెటిఆర్ న్యాయవాదులు ప్రాథమికంగా పేర్కొన్నారు. ఎసిబి ఆదేశాలపై మంగళ వారం కెటిఆర్ న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాదులతో కెటిఆర్ ఫార్ములా ఈ కేసుకు సంబంధించిన న్యాయ పర మైన అంశాలను చర్చించారు. కెటిఆర్‌తో సమావేశం అనంతరం న్యాయ వాదులు ఫార్ములా ఈ కేసుకు సంబంధించిన అంశాలను వెల్లడించారు.ఫార్ములా ఈ వ్యవహారంలో కెటిఆర్ వ్యక్తిగతంగా పరిమిత పాత్ర మాత్రమే వహించారని న్యాయవాదులు తెలిపారు. ఫార్ములా ఈ కేసు అనేది ప్రభుత్వ లావాదేవీకి సంబంధించినదే తప్ప, వ్యక్తిగత సంభాషణకు సంబంధించి కాదు అని న్యాయవాదులు స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ అంశానికి సంబంధించిన అవగాహన ఒప్పందాలతో పాటు ఆయా సంస్థలతో జరిగిన ఒప్పందాలన్నీ ప్రభుత్వానికి అందుబాటులో ఉన్నాయని, జరిగిన ప్రతి నగదు లావాదేవీ అధికారికంగా బ్యాంకుల ద్వారా జరిగినప్పుడు, అప్పట్లో మంత్రిగా ఉన్న కెటిఆర్ వ్యక్తిగత సమాచారం అడిగే హక్కు ఎసిబికి లేదని చెప్పారు. ఇవన్నీ ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న సమయంలో కేవలం రాజకీయ వేధింపుల కోణంలో మొబైల్ ఫోన్ అడగడం వెనుక న్యాయసమ్మతమైన కారణాలు ఏమీ లేవు అని న్యాయవాదులు పేర్కొన్నారు.కోర్టు తీర్పు లేకుండా వ్యక్తిగత ఫోన్లను ఇవ్వాల్సిన అవసరం లేదువిచారణ సంస్థలు ఒక పౌరుడి నుండి సేకరించిన సమాచారాన్ని తిరిగి అదే పౌరునిపై వాడే కుట్ర చేయడం అన్యాయమని గతంలో హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చాయని న్యాయవాదులు గుర్తు చేశారు. పైగా, వ్యక్తిగతంగా వాడే ఫోన్లను ఎలాంటి కోర్టు తీర్పు లేకుండా, వాటితో నేరుగా ఆరోపణల సంబంధం లేనప్పుడు ఇవ్వాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అంతేకాక, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం, ఐటీ చట్టం ప్రకారం, ప్రైవసీ హక్కులకు విఘాతం కలిగించేలా ఉంటుందని తెలిపారు. ఈ చట్టాల ప్రకారం కేవలం కోర్టు తీర్పు ఉన్నప్పుడు మాత్రమే విచారణ సంస్థలు మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్ లాంటి వ్యక్తిగత డివైసులు అడగవచ్చని వివరించారు. ఎలాంటి ప్రజాప్రయోజనం లేని సందర్భంలో విచారణ సంస్థలు ఇలాంటి ఆదేశాలు ఇవ్వలేవని పేర్కొన్నారు. ఎటువంటి నిధుల దుర్వినియోగం లేకుండా, స్కాం లేని పరిస్థితిలో ఈ కేసు పూర్తిగా రాజకీయ వేధింపుల కోణంలో జరుగుతోందని స్పష్టంగా పేర్కొన్నారు.ఫార్ములా ఈ– కార్ రేసు కేసులో ఎసిబి అధికారులు దూకుడు పెంచారు. బుధవారం(జూన్ 18)లోగా సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ అప్పగించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెట్ కెటిఆర్ ఆదేశాలు జారీ చేశారు. కెటిఆర్ ఉపయోగించిన సెల్ ఫోన్, మ్యాక్ బుక్, ట్యాబ్‌లో కీలక సమాచారం ఉందని ఎసిబి భావిస్తుంది. ఈ ఎలక్ట్రానిక్ పరికరాల నుంచే కెటిఆర్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఉంటారని ఎసిబి యోచిస్తున్నట్లు తెలిసింది. అయితే, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్టేట్‌మెంట్ ఆధారంగా ఎసిబి అధికారులు డాక్యుమెంట్లను రెడీ సిద్ధం చేస్తున్నారు.కాగా, ఎసిబి ఆదేశాలపై కెటిఆర్ న్యాయవాదులతో చర్చించి, న్యాయసలహా ప్రకారం నడుచుకోవాలని భావిస్తున్నట్లు తెలిసింది. అయితే, ఫార్ములా–ఈ కార్ రేసింగ్ కేసులో సోమవారం నాడు కెటిఆర్ ఎసిబి విచారణకు హాజరైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆయన ఎ1గా ఉన్నారు. ప్రభుత్వ సంస్థల నుంచి అనుమతి లేకుండానే విదేశీ సంస్థకు నగదు చెల్లించినట్లు కెటిఆర్‌పై ఆరోపణలు ఉన్నాయి.

# బనకచర్లపై అఖిలపక్షం

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం తలపెట్టిన గోదావరి–బనకచర్ల లింక్ ప్రా జె క్టు విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక ని ర్ణ యం తీసుకుంది. బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏ ర్పాటు చేసింది. ఈ ప్రాజెక్టుపై అన్ని పార్టీల లోక్ సభ, రాజ్యసభ సభ్యులకు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్ర సచివాలయంలోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో నే డు సాయంత్రం 4 గంటలకు నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజేంటేషన్ (పిపిటీ) ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డి సైతం ముఖ్య అతిథిగా పాల్గొననుండగా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతో పాటు బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం పార్లమెంట్ సభ్యులను కూడా రాష్ట్ర ప్ర భుత్వం ఆహ్వానించింది. ఈ మేరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వారికి ఆహ్వాన లేఖలను పంపించారు.గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేస్తుందని,అందులో భాగంగా 22 జనవరి 2025 న కేంద్ర ఆర్థిక, జల్‌శక్తి మంత్రులకు రాసిన లేఖలను సైతం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్ని పార్టీలకు ఆహ్వాన పత్రికతో పాటు ఈ లేఖలను సై తం పంపించారు. ఈ ప్రాజెక్టు విషయంలో అభ్యంతరాలను తెలుపుతూ జూన్ 3న సిఎం రేవంత్ రెడ్డి తో కలిసి కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్‌ను కలిసి వి షయాన్ని వివరించినట్టుగా ఆ లేఖలో మంత్రి ఉ త్తమ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని అంశాల ను దృష్టిలో ఉంచుకొని తదుపరి చర్యలు తీసుకునేందుకు నేడు ఈ పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ని ర్వహించబోతున్నట్లు మంత్రి ఉత్తమ్ ఆహ్వాన లేఖలో తెలిపారు. ఎపి ప్రభుత్వం కేంద్ర జలశక్తి శాఖ వద్దకు బనకచర్ల ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపిందని, ప్రాథమిక అధ్యయనంలో, ఈ ప్రాజెక్ట్ 1980 నాటి గోదావరి జల వివాద ట్రిబ్యునల్ అవార్డు, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014ను ఉల్లంఘించినట్లు కనిపిస్తోందని మంత్రి ఉత్తమ్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఈ ఏడాది జనవరి 22వ తేదీన కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ ప్రాజెక్ట్ తెలంగాణ ప్రజల నీటి హక్కులను హరించేలా ఉందని ఆ లేఖలో మంత్రి పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కేంద్ర జల్‌శక్తి శాఖ తమకు ఎపి నుంచి ఎలాంటి డిపిఆర్ అందలేదని పేర్కొంది. ఆ తర్వాత కూడా పలుమార్లు మంత్రి ఉత్తమ్ కేంద్రానికి లేఖలు రాశారు. ఎపి జలశక్తి శాఖకు ప్రతిపాదనలు పంపినందున దీనిని అడ్డుకునేందుకు ఎలా ముందుకెళ్లాలన్న విషయం చర్చించేందుకు రావాలని అన్ని పార్టీలకు మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేయడంతో నేడు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించి అప్పుడు, ఇప్పుడు సిఎం చంద్రబాబు సానుకూలంగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఎపి సచివాలయంలో మంగళవారం ఆయన బనకచర్ల ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో తగిన మదింపు లేకుండా ఎగువన ప్రాజెక్టులు కడితే నష్టపోయేది ఎపి రైతులేనన్నారు. దిగువ పరీవాహక ప్రాంతాల ప్రత్యేక హక్కులు గురించి మాత్రమే చంద్రబాబు మాట్లాడారని ఆయన పేర్కొన్నారు. అంతే తప్ప తెలంగాణ ప్రాజెక్టులను ఆపాలనే ప్రయత్నం కాదన్నారు. గతంలో సీతమ్మ బ్యారేజీ, సీతారాం సాగర్ లిఫ్టును కూడా తాము వ్యతిరేకించ లేదన్నారు. గోదావరి నుంచి ఇతర రివర్ బేసిన్‌లకు నీటిని తరలించే హక్కు చట్టం ప్రకారం తమకు ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆ చట్టం ప్రకారమే తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారని, ఎపిలోనూ తాము బనకచర్ల ప్రాజెక్టును చేపడుతున్నట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

# టార్గెట్ అరవింద్

హైదరాబాద్ : ఫార్ములా ఈ రేస్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కు మార్ విదేశీ, స్వదేశీ పర్యటనలపై ప్రభు త్వం ఆరా తీస్తోంది. 2018నుంచి2023 వరకు ఆయన విదేశీ పర్యటనలకు ఎన్నిసార్లు వెళ్లారు, ఎన్నిసార్లు ప్రభుత్వ అనుమతి తీసుకున్నారు, ఏయే రాష్ట్రాలకు, ఏ యే దేశాలకు ఆయన వెళ్లారన్న దానిపై జి ఏడితో పాటు ఇంటెలిజెన్స్ నుంచి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం సూచించినట్టుగా స మాచారం. ప్రస్తుతం ఆయన విదేశీ పర్యటన నిమిత్తం సెలవు పెట్టారు. ఈ నెలాఖరులోగా ఆయన తిరిగి ఇండియాకు రానున్నారు. ఈ నేపథ్యంలోన ఆయన విదేశీ ప ర్యటనకు సంబంధించి పలు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నివేదికను అడిగినట్టుగా తెలిసింది. ఇప్పటికే ఆ యన గత ప్రభుత్వంలో చేసిన పర్యటనల పై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతుండడతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా సమాచారం. గత ప్రభుత్వంలో ఆయన పలు శాఖలకు ఇన్‌చార్జీ అధికారిగా పనిచేశారు.సుమారుగా ఐదు నుంచి ఆరు శాఖలను చాలా ఏళ్లు ఆయన పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఆయా శాఖల పేర్లు చెప్పి రాష్ట్ర, విదేశీ పర్యటనలకు వెళ్లినట్టుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.దీంతోపాటు ఆ శాఖలకు సంబంధించి 7 వాహనాలను ఆయన వాడుకునేవారని, ఎ ప్పుడు ఏ వాహనంలో వెళతారన్నది రహస్యంగా ఉంచేవారని తెలిసింది. దీంతోపా టు ఆయన ఎప్పుడు ఎక్కడ ఉంటారో కూ డా ఎవరికి తెలియకుండా అతి సన్నిహితులకే తన సమాచారం ఇచ్చే వారని, వారికి వాట్సాప్‌లో సూచనలు ఇచ్చేవారని సమాచారం. అనధికారికంగా ఈ పర్యటనలకు వెళ్లినా ఆయన దగ్గర ఉన్న శాఖల నుంచే ఈ ఖర్చులను చెల్లించేవారని తెలుస్తోంది. దీనివల్ల కోట్లలో ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయ్యిందని ప్రభుత్వానికి ఫిర్యాదులు అందడం విశేషం.%ఆయనకు గత ప్రభుత్వంలో పలువురు మంత్రులతో దగ్గరి సంబంధాలు ఉండడం, అప్పటి సిఎస్‌తోనూ చనువు ఉండడంతో ఆయన ఏం చేసినా నడిచేదని, అందుకే ఆయన తన పర్యటనల విషయంలో ఒక్కోసారి అధికారికంగా జిఏడి అనుమతి తీసుకునే వారని, ఒక్కోసారి అనుమతి లేకుండా, సెలవు పెట్టకుండానే అనధికారికంగా వెళ్లే వారని ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. అందులో భాగంగా ఈ విషయమై నిజానిజాలను తెలుసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్టుగా సమాచారం.అయితే, ఆయన ఎక్కువగా విదేశీ పర్యటనలకు సంబంధించి టర్కీ, థాయిలాండ్, సింగపూర్‌లతో పాటు మన దేశంలోని గోవా, ఢిల్లీ, ఊటీలకు అధికంగా వెళ్లేవారని ఆయన అక్కడకు ఎందుకు వెళ్లారన్నది ప్రశ్నార్థకంగా ఉండేదని, చాలాసార్లు ఈ పర్యటన గురించి ఎవరికీ తెలిసేది కాదని సమాచారం. ఇలా ఆయన కొన్నిసార్లు విదేశీ పర్యటనకు వెళ్లడానికి క్షణాల్లో ఆయనకు జిఏడి అనుమతి ఇచ్చేదని తెలిసింది. దీంతోపాటు ఆయన ఇన్‌చార్జ్‌గా ఉన్న శాఖలకు సంబంధించి ఫైళ్లకు సంబంధించి సూచనలన్నీ వాట్సాప్ ద్వారానే నడిచేదని, ఆయా శాఖల్లో ఒక్కొక్కరిని తన అనుచరులుగా నియమించుకొని అక్రమ వ్యవహారాలను వారితో నడిపేవారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలోనూ ఆయన ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా పనిచేసినప్పుడు తనకు కేటాయించిన నివాస భవనాన్ని 2023 వరకు అలాగే పెట్టుకున్నారని, నెలలో చాలాసార్లు ఢిల్లీలోని ఆ భవనంలో అనధికారిక కార్యక్రమాలను ఆయన నిర్వహించేవారన్న ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి.

## ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్లు, క్షిపణుల దాడి: 15 మంది మృతి

%రష్యా రాత్రిపూట ఉక్రెయిన్‌పై జరిపిన డ్రోన్లు, క్షిపణుల దాడిలో కనీసం 15 మంది చనిపోగా, 116 మందికి గాయాలయ్యాయి. మంగళవారం వారంతా తమ ఇళ్లలో, స్థానిక కార్యాలయాలలో నిద్రిస్తున్నప్పుడు బలయ్యారు. రాత్రి పూట గంటల తరబడి నగరం అంతటా పేలుళ్ల శబ్దాలు ప్రతిధ్వనించాయని, నగరంలో 14 మంది మరణించారని, 99 మంది గాయపడ్డారని కీవ్ నగర సైనిక పాలనాధిపతి తైమూర్ తకాచెంకో తెలిపారు. బాంబు దాడి తొమ్మిది అంతస్తుల నివాస భవనాన్ని కూల్చి వేయగా, డజన్ల కొద్దీ అపార్టుమెంట్లు ధ్వంసమయ్యాయి. అత్యవసర సిబ్బంది శిథిలాల నుండి ప్రజలను రక్షిస్తున్నారు. 'ఈ దాడి కీవ్‌పై జరిగిన ఓ భయంకర దాడి' అని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమీర్ జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. యుద్ధాన్ని రష్యా అధ్యక్షుడు కావాలని కొనసాగిస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. రాత్రి వేళ రష్యా 440 డ్రోన్లను, 32 క్షిపణులను ఉక్రెయిన్‌పై ప్రయోగించిందని కూడా ఆయన అన్నారు.

## కమల్ హాసన్ చిత్రం థగ్ లైఫ్ విడుదల వివాదం

కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ సినిమా ప్రదర్శనను నిషేధించవలసిందిగా కర్ణాటక థియేటర్ యజమానులపై తుపాకి గురిపెట్టి బెదిరించలేమని సుప్రీంకోర్టు పేర్కొంది.కన్నడ భాషపై కమల్ హాసన్ వివాదాస్పద వ్యాఖ్యల తర్వాత కర్ణాటకలో ఆ చిత్రం పై నిషేధం విషయంలో సుప్రీంకోర్టు మంగళవారం నాడు తీవ్రంగా స్పందించింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సిబిఎఫ్ సి) సర్టిఫైడ్ సినిమా ఏదైనా విడుదల చేయాల్సిందేనని చట్టం నిర్దేశిస్తోందని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. కర్ణాటకలో థగ్ లైఫ్ సినిమాపై నిషేధాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై బుధవారంలోగా తన ప్రతిస్పందనను దాఖలు చేయాలని సుప్రీంకోర్టు కర్ణాటక ప్రభుత్వాన్ని కోరింది. కర్ణాటక హైకోర్టు ముందు పెండింగ్ లో ఉన్నవిషయాన్ని కూడా బదిలీ చేసింది. ఈ వివాదంలో నటుడిని క్షమాపణ కోరాల్సిన అవసరం కానీ, పని కానీ తమకు లేదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది.సిబిఎఫ్ సి సర్టిపికేట్ ఉన్న ఏ సినిమానైనా విడుదల చేయాలన్నది రూల్ ఆఫ్ లా అని, రాష్ట్ర ప్రభుత్వం ఆ చిత్రం ప్రదర్శన జరిగేటట్లు చూడాలని కోర్టు పేర్కొంది. సినిమా హాళ్లు తగులపడతాయనే భయంతో సినిమాను ప్రదర్శించకూడదనడం సరికాదని పేర్కొంది. జనం సినిమాను చూడకపోవచ్చు. అదివేరే విషయం. జనాలు సినిమా చూడాలని కోర్టు ఎలాంటి ఆదేశాన్ని జారీ చేయడంలేదు. అయితే సినిమామాత్రం విడదల చేయాలని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది.రేపటిలోగా సమాధానం దాఖలు చేయాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. బ్యాన్ విషయంలో రాష్ట్రప్రభుత్వం చేసిన వాదనను కోర్టు తిరస్కరించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇలా వ్యవహరించకూడదని, ఇలా జరగడానికి మేము అనుమతించబోమని ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదికి స్పష్టం చేసింది. జూన్ 20లోపు చిత్రం సహనిర్మాత దాఖలు చేసిన రిట్ పిటిషన్ పరిశీలనకు వస్తుందని, ఆ సమయంలో దీనికి పరిష్కారం లభించే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాదనను కూడా కోర్టు తిరస్కరించింది.ఈ ఉదంతం మొత్తం చట్టబద్ధమైన పాలన, ప్రాథమిక హక్కులకు సంబంధించినది. అందుకే కోర్టు జోక్యం చేసుకోవలసి వచ్చిందని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది.నాథూరామ్ గాడ్సే బోల్తే నాటకం విషయంలో కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ గఢి కేసులో కోర్టు ఇచ్చిన తీర్పును కూడా ధర్మాసనం ప్రస్తావించింది. ఈ తీర్పు విషయంలో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును ఆమోదిస్తూ, నాటకంపై నిషేధాన్ని విషయాన్ని సుప్రీం గుర్తుచేసింది. ఆ నాటకంలో జాతిపితపై విమర్శనాత్మక వ్యాఖ్యలు ఉన్నాయి. దీంతో తీవ్ర గందరగోళం నెలకొంది. .మహారాష్ట్ర ప్రభుత్వంఆ నాటకాన్ని నిషేధించింది. అయితే జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలో హైకోర్టు ధర్మాసనం దానిని పక్కన పెట్టింది. గాంధీని జాతిపితగా గౌరవించవచ్చు నని,అయితే భిన్నమైన అభిప్రాయాలను నిరోధించలేమని, ఇది వాక్ స్వాతంత్రానికి సంబంధించిన విషయం అని పేర్కొన్నారు.జూన్ 13నే సిబిఎఫ్ సి సర్టిఫైడ్ కమల్ హాసన్ థగ్ లైఫ్ చిత్రం కర్ణాటకలో ప్రదర్శనపై వాస్తవ నిషేధాన్ని ప్రశ్నిస్తూ దాఖలైన పిటిషన్ పై సుప్రీంకోర్టు కర్ణాటక ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్పందన ను కోరింది.

## ఇజ్రాయెల్ఇరాన్ యుద్ధం ఆగాలి..జి7 సదస్సు పిలుపు



ఇజ్రాయెల్, ఇరాన్‌లు వెంటనే యుద్ధం ఆపాలని ఇక్కడ జరుగుతున్న ఏడు దేశాల జి7 శిఖరాగ్ర సదస్సు పిలుపునిచ్చింది. అయితే ఇరాన్ అణు బాంబును సముపార్జించుకోకుండా ఆపాల్సిన అవసరం ఉందని కూడా స్పష్టం చేసింది. ఈ మేరకు సమావేశంలో పాల్గొంటున్న ఏడు దేశాల నేతలు సంతకాలతో ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. 'మధ్యప్రాచ్యంలో శాంతి, సుస్థిరతకు మా కృతనిశ్చయాన్ని పునరుద్ఘాటిస్తున్నాం. ఈ దృష్టా ఇజ్రాయెల్‌కు తనను తాను కాపాడుకునే హక్కు ఉంది. ఇజ్రాయెల్ భద్రతకు మా మద్దతును మేము పునరుద్ఘాటిస్తున్నాం.అలాగే పౌరుల రక్షణకు ప్రాధాన్యతను కూడా మేము నొక్కి చెప్తున్నాం. ప్రాంతీయ అస్థిరతకు, ఉగ్రవాదానికి మూల కారణం ఇరానే. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని కలిగి ఉండరాదని మేము మొదటినుంచీ స్పష్టం చేస్తూనే ఉన్నాం. ఇరాన్ సంక్షోభాన్ని పరిష్కరించడంవల్ల గాజాలో కాల్పుల విరమణతో పాటుగా మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తగ్గడానికి దారితీస్తుంది.అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపై ఈ ఉద్రిక్తతల ప్రభావంపై మేము అప్రమత్తతో ఉంటాం. అలాగే మార్కెట్ సుస్థిరత కోసం భావసారూప్యం కలిగిన భాగస్వాములతో కలిసి పనిచేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం' అని ఆ ప్రకటన పేర్కొంది.కాగా ఇరాన్ ఇజ్రాయెల్‌లు తక్షణం చర్చలు ప్రారంభించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు.జి7 కూటమి సదస్సు సోమవారం ఇక్కడ ప్రారంభమైంది. ఈ సందర్భంగా పలువురు నేతలు విలేకరులతో మాట్లాడారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నివారించడమే లక్షంగా ఒక పరిష్కారాన్ని కనుగొనాలని తామంతా నిర్ణయానికి వచ్చామని బ్రిటీష్ ప్రధాని కియర్ స్టార్మర్ చెప్పారు. ఇజ్రాయెల్ ఇరాన్ యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గాజాలోనూ పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉందన్నారు. అణ్వాయుధాలను సొంతం చేసుకోవడానికి ఇరాన్‌ను అనుమతించకూడదని జర్మనీ చాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ చెప్పారు.మరో వైపు జి7 కూటమిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 2014లో రష్యాను కూటమినుంచి తొలగించడం పొరపాటేనని చెప్పారు. రష్యాను పక్కన పెట్టడం ఇప్పుడు ప్రపంచాన్ని అస్థిర పరుస్తోందని అభిప్రాయపడ్డారు. జి7 ఇక జి8 కావాలని, జి9 అయితే ఇంకా బాగుంటుందని పేర్కొన్నారు. రష్యా, చైనాలు సైతం కూటమిలో చేరాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రస్తుతం జి7లో ఫ్రాన్స్, అమెరికా, బ్రిటన్, జర్మనీ, జపాన్, ఇటలీ, కెనడా, యూరోపియన్ యూనియన్ (ఇయు) సభ్య దేశాలుగా ఉన్నాయి. భారత్ కూటమిలో సభ్య దేశం కానప్పటికీ ఈ ఏడాది కూటమి సదస్సుకు ప్రధాని మోడీని కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ప్రత్యేకంగా ఆహ్వానించారు. కాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అర్ధంతరంగా సదస్సునుంచి వెళ్లిపోవడంతో ఆయనతో వాణిజ్య అంశాలపై చర్చలు జరిపే అవకాశాన్ని మోడీ కోల్పోయినట్లు పరిశీలకులు అంటున్నారు. మోడీ మంగళవారం సదస్సునుద్దేశించి ప్రసంగించనున్నారు.

## ఈ పిల్లలు పోష్ సొసైటీకి చెందిన వారు కాదనేనా ఈ వెలివేత? : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

చేరిన ఈ బిడ్డలు వారి తల్లిదండ్రులు నిన్న హైదరాబాద్‌లోని సంక్షేమ భవన్‌లో ఆమరణ నిరాహారదీక్షకు పూనుకోవడం మీ కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.కేసీఆర్ హాయాంలో అడ్మిషన్ల కోసం వేలాది మంది పేదలతో కిటకిటలాడిన ఈ ప్రాంగణం, నేడు కాంగ్రెస్ పాలనలో ఆర్తనాదాల హోరుతో మార్మోగిపోతోంది. ఈ పిల్లలు– వాళ్ల తల్లిదండ్రుల నీడ కూడా తమ మీద పడకుండా 'జాగ్రత్తలు' తీసుకుని వీళ్ల కన్నీళ్లు తుడవకుండానే భారీ పోలీసుల పహారా మధ్య దొడ్డి దారిన వెళ్లిపోయారు సంక్షేమ అధికారులు. ఈ పిల్లలు పోష్ సొసైటీకి చెందిన వారు కాదనేనా ఈ వెలివేత? అని ఆర్ఎస్పీ నిలదీశారు.నిన్న రాత్రి పోలీసులు తల్లిదండ్రులను అరెస్టు చేసి ఆకలితో అలమటించిన ఈ పిల్లలను పారదోలారు! మా బిడ్డల భవిష్యత్తును కాలరాస్తున్న మిమ్ములనెవరినీ చరిత్ర క్షమించదు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.. మీరైనా వీళ్ల ఆవేదనను సహృదయంతో అర్థం చేసుకుంటారని భావిస్తున్న. తరగతి గదిలో ఉండాల్సిన బిడ్డలు తారు రోడ్ల మీదికి రాకూడదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
బుధవారం 18 జూన్ 2025

# "బస్ పాస్ చార్జీల"పెంపు నిర్ణయం ను వెంటనే వెనక్కి తీసు కోవాలి....



**కొల్లాపూర్, జూన్ 17 (నేటి సత్యం ప్రతినిధి)**విద్యార్థుల బస్సు చార్జీలను పెంచుతూ ఆర్టీసీ సంస్థ యాజమాన్యం తీసుకున్న నిర్ణయము ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, అలాగే విద్యార్థులందరికీ ఉచిత బస్సు ప్రయాణ పాసులు ఇవ్వాలనీ బి ఆర్ ఎస్ వి నాగర్ కర్నూలు జిల్లా నాయకులు దారా శేఖర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఆర్టీసీ యాజమాన్యం డిమాండ్ చేశారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో 10 లక్షల కు పైగా పేద మధ్య తరగతి గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు ప్రతి రోజు వెళుతున్నారని ఆయన అన్నారు . ఈ దశ లో ఆర్టీసీ ప్రయాణ చార్జీలను 20% పైగా పెంపు ద్వారా పేద మధ్య అట్టడుగు వర్గాల గ్రామీణ ప్రాంత విద్యార్థులపై పెనుభారం పడుతుందని ఆయన ఆందోళనలను వెలిబుచ్చారు. ఆర్టీసీ యాజమాన్యం నెలకి 400 రూపాయలు ఉన్న బస్ పాస్ చార్జీని 600. రూపాయల కు , మూడు నెలల ప్యాకేజీ ని 1200 నుంచి 1800 రూపాయల కు పెంచుతూ పేద మధ్య తరగతి విద్యార్థులపై ఆర్థిక భారం మోపిందని ఆయన విమర్శించారు. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడు బస్ పాసు చార్జీల పెంపు సరికాదని, ప్రభుత్వము ఆర్టీసీ సంస్థ పునర్ ఆలోచించి విద్యార్థులకు ఫీజు రీఅంబర్స్మెంట్ నిధులను స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేస్తూ విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ మొత్తము లను పెంచాలని , విద్యార్థులకు అందరికీ ఉచిత బస్ పాస్ ప్రయాణ సౌకర్యం లు ఇవ్వాలని దారా శేఖర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఆర్టీసీ యాజమాన్యం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్వి కొల్లాపూర్ మండల నాయకులు మాసుంబాబా, మహమ్మద్, సోహెల్ , జయరాం, చింటు, శివ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కై టి డబ్ల్యూ జేఎఫ్ పోరాట కార్యాచరణ..

**కొల్లాపూర్ జూన్ 17 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి.మల్లిఖార్జున సాగర్)**కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో గత 30 ఏళ్లు గా పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ పక్కా గృహ నిర్మాణాల ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలని కోరుతూ టి డబ్ల్యూ జె ఎఫ్ సంఘం నాయకులు పోరాట కార్యక్రమ కార్యాచరణను చేపట్టారు.

అందులో భాగం గా గత 30 ఏళ్లుగా కొల్లాపూర్ లో జర్నలిస్టులుగా పనిచేస్తున్న దాదాపు 40 మంది జర్నలిస్టులకు ప్రభుత్వము నుండి పక్కా గృహ నిర్మాణాల కు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ టి డబ్ల్యూ ఏ ఎఫ్ చేపట్టిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమానికి అనుమతులు ఇవ్వాలంటూ కొల్లాపూర్ లోని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ కు, ఎస్సై రిషికేష్ లకు టి డబ్ల్యూ జె ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్ రామచంద్రయ్య, జలకం మద్దిలేటి, యస్.పి. మల్లికార్జున సాగర్, బచ్చలకూర కురుమయ్య, రాజేందర్ గౌడ్, కోరంగి గోవిందు, సిపి నాయుడు తదితరులు విజ్ఞప్తి లేఖలను మంగళవారం రోజు అందజేశారు.

ఈ సందర్భము గా జర్నలిస్ట్ లు మాట్లాడుతూ కొల్లాపూర్ లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరి కొరకు కొల్లాపూర్ మండలము చౌటబెట్ల గ్రామ శివారు లో ఉన్న సర్వే నెంబర్ 72 లో ఉన్న ప్రభుత్వ భూమిని అధికారులు సర్వే చేసి ప్లాట్లుగా విభజించి ప్రభుత్వ పరం గా ప్రొసీడింగు ను కూడా విడుదల చేసి ఉన్నారని తెలియజేశారు. కాగా అప్పట్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరీ కొరకు పూర్తి కార్యాచరణ కార్యక్రమము తయారై ఉన్నా అప్పట్లో ఎన్నికలు రావడం తో జర్నలిస్టులకు సర్వేనెంబర్ 72 లోని ప్రభుత్వ భూమి ని జర్నలిస్టులకు పట్టాలు గా పంపిణీ చేసే కార్యక్రమం తాత్కాలికం గా వాయిదా పడినది.

ప్రస్తుతం ప్రభుత్వ అధికారులు కొల్లాపూర్ కు ఎమ్మెల్యేగా



ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ అంశము ను క్షుణ్ణము గా పరిశీలించి ప్రొసీడింగ్ విడుదలై ఉన్న సర్వేనెంబర్ 72 లోని ప్రభుత్వ స్థలం లో కొల్లాపూర్ పట్టణం లో జర్నలిస్టుగా పనిచేస్తున్న వారికి పక్కా గృహ నిర్మాణాల కొరకు పట్టాలు ఇవ్వాలని ఇండ్ల నిర్మాణాల కొరకు తగిన ఆర్థిక సహాయం చేసేందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు కృషి చేయాలని జర్నలిస్టులు విజ్ఞప్తి చేశారు.

కాగా గత 30 ఏళ్లుగా కొల్లాపూర్ లో జర్నలిస్టులుగా పని చేస్తున్న వారికి ప్రభుత్వ పరం గా పక్కా గృహ నిర్మాణాల కొరకు ఇండ్ల స్థలాలు పట్టాలు ఇవ్వకుండా జరుగుతున్న ప్రభుత్వ, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యాలకు వ్యతిరేకం గా, జర్నలిస్టులకు సర్వేనెంబర్ 72 లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే డిమాండ్తో ఈ నెల 25వ తేదీన కొల్లాపూర్ పట్టణం లోని ఆర్డీవో కార్యాలయం ముందు టి డబ్ల్యూ ఆధ్వర్యం లో జర్నలిస్టులు రిలే నిరాహార దీక్ష చేయడానికి పూనుకుంటున్నారు.

ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమం లో కొల్లాపూర్ లో పనిచేస్తున్న జర్నలిస్టు మిత్రులందరు సంఘాలకు అతీతం గా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరే ధ్యేయం గా చేపట్టుతున్న రిలే నిరాహారదీక్షల లో పాల్గొనాలని, జర్నలిస్టు లకు ఇండ్ల స్థలాల మంజూరి కై ఉద్యమిస్తూ జర్నలిస్టుల ఐక్యతను చాటుకోవాలని టీ డబ్ల్యూ కె ఎఫ్ నాయకులు, జర్నలిస్టులు కొల్లాపూర్ లోని జర్నలిస్టు మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కామ్రేడ్స్ సుగుణమ్మ అమర్ హాయ్

**కొండాపూర్. నేటి సత్యం. జూన్ 17**తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, భారత కమ్యూనిస్టు పార్టీ, మహిళా సమాఖ్య నాయకురాలు శ్రీమతి శాఖమూరి సుగుణ( 91) గత రాత్రి 11 గంటలకు హైదరాబాద్, కొండాపూర్ లోని చంద్ర రాజేశ్వర రావు ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో తుది శ్వాశ విడిచారు.

ఈ మరణ వార్త తెలిసిన వెంటనే ఈరోజు ఉదయం చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు, సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్. కె నారాయణ , సిపిఐ తెలంగాణ కార్యదర్శి , శాసనసభ సభ్యులు శ్రీ కూనంనేని సాంబశివరావు ఆమె పార్థివ దేహంపై సిపిఐ జెండా ఉంచి పుష్పాంజలి ఘటించారు. సి ఆర్ ఫౌండేషన్ కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు, సిఆర్ ఫౌండేషన్ ట్రెజరర్ వి. చెన్నకేశవరావు, సిఆర్ పాలి క్లినిక్ డైరెక్టర్ డాక్టర్. రజిని, మహిళా సంక్షేమ కేంద్ర డైరెక్టర్ జోస్యబట్ల కల్పన, మహిళా సమాఖ్య నాయకురాలు శ్రీమతి ప్రేం పావని ,డాక్టర్ నారాయణరావు, వృద్ధాశ్రమం సలహా కమిటీ సభ్యులు తమ్మారెడ్డి తానియా, డాక్టర్ మండవ గోపీచంద్, డాక్టర్ పి సరస్వతి, ఎక్లైన్ ఎడ్యుకేషనల్ సంస్థ ప్రతినిధి ఎ కె జిలాని, మేనేజర్ శ్రీనివాస్, వృద్ధాశ్రమ వాసులు,



సిబ్బంది ఆమె పార్థివ దేహానికి పుష్పాంజలీ ఘటించి నివాళులు అర్పించారు.సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి , చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి మరియు తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల ట్రస్ట్ కార్యదర్శి, స్వాతంత్ర సమరయోధుడు కందిమల్ల ప్రతాపరెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపి వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. శ్రీమతి సుగుణ మరణ వార్త తెలిసిన వెంటనే కుటుంబసభ్యులు డాక్టర్. శాఖమూరి శోభ (కుమార్తె ), డాక్టర్. శాఖమూరి రవి, శాఖమూరి రమేష్ (కుమారులు) అమెరికా నుండి బయలుదేరినారు, రేపు రాత్రికి హైదరాబాద్ చేరుకోనున్నారు.

శ్రీ శాఖమురి సుగుణ గారి పార్థివ దేహం ప్రజల సందర్శనార్థం 19వ తేదీ ఉదయం 08:30 గంటల నుంచి 11.00 గంటల వరకు హైదరాబాద్ కొండాపూర్ లోని సీఆర్ ఫౌండేషన్ లో ఉంచుతారు. తదుపరి 12 గంటల నుంచి 02 గంటల వరకు మియాపూర్ లోని శాఖమూరి సుగుణ గారి స్వగృహమందు ఉంచుతారు. సాయంత్రం నాలుగు గంటలకు ఫిలింనగర్ లోని మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించబడతాయి.

# నగర పరిశుభ్రత - మన అందరి బాధ్యత

## గోపినగర్ బస్తీ ప్రాంతంలో ప్రత్యేక పారిశుధ్య పనులను..ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు

**శేరిలింగంపల్లి. నేటి సత్యం. జూన్ 17**బహిరంగ ప్రదేశంలో చెత్త వేయటం చట్టరిత్య నేరం, మనమందరం కలిసి బస్తీని పరిశుభ్రంగా మారుద్దాం. మనం మారుదాం - మన నగరాన్ని మారుద్దాం అనే నినాదంతో శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు స్థానిక నాయకులతో కలిసి పారిశుధ్యం అవగాహన సదస్సు (శానిటేషన్ స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. బస్తీలలో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడానికి ప్రత్యేక వాహనాలు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. మురుగునీటి వ్యవస్థను శుభ్రం చేయడం, మరమ్మతులు చేయడం, అవసరమైతే కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. దోమల నివారణకు మందులు చల్లడం, నీటి నిల్వలను తొలగించడం వంటి కార్యక్రమాలు




చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారిశుధ్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తద్వారా పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, ప్రజారోగ్యాన్ని కాపాడటం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, నర్సింహా గౌడ్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, రాజ్ కుమార్, శ్రీకాంత్, ఎస్.ఆర్.పీ బాలరాజ్, నర్సింహా, మల్లేష్ యాదవ్, పెంటయ్య, సాయి, షైబాజ్, పారిశుధ్య సిబ్బంది, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనము గా గ్రామ దేవత "ఎల్లమ్మ" బోనాలు, పూజలు.....





కొల్లాపూర్, జూన్ 17 (నేటి సత్యం ప్రతినిధి)కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము రంగ దాసు వీధి లోని దళిత వాడ ప్రజలు మంగళవారం రోజు ఘనము గా గ్రామ దేవత "ఎల్లమ్మ" కు బోనాలు ఎత్తి పూజలు నిర్వహించు కొన్నారు.

డప్పు వాయిద్యాల తో కళాకారులు వివిధ వేషధారణలతో దళితవాడ నుండి కొల్లాపూర్ పట్టణ వీధుల గుండా అంబేద్కర్ చౌరస్తా వరకు ఎల్లమ్మ దేవతను ఊరేగింపు చేసుకున్నారు. తమ పిల్లపాపలను చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఎల్లమ్మను కోరుకుంటూ భక్తులు శిగాలు ఊగారు.

# న్యాయవాదుల పై దాడులు, కిడ్నాప్ లను నిరసిస్తూ లాయర్ల విధుల బహిష్కరణ...



**కొల్లాపూర్ జూన్ 17 (నేటి సత్యం ప్రతినిధి:యస్.పి.మల్లిఖార్జున సాగర్)** హైదరాబాద్ సిటి సివిల్ కోర్ట్ న్యాయవాదుల పైన ఇటీవల జరిగిన కిడ్నాప్, దాడులను నిరసిస్తూ కిడ్నాప్ దాడులకు నిరసనగా మంగళవారం కొల్లాపూర్ కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమ విధులను బహిష్కరిస్తూ కోర్టు ఆవరణముందు ధర్నాను నిర్వహించారు.

ఈ సందర్భం గా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయ వాదులకు తగిన రక్షణ కల్పించాలని, అందుకు తగిన చట్టం లను తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమం లో కొల్లాపూర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి. నాగరాజు , ఉపాధ్యక్షులు యన్. నిరంజన్, న్యాయవాదులు. భాస్కర్ రెడ్డి, నజీరొద్దీన్, వసంతరెడ్డి, శివారెడ్డి, చిన్న కురుమయ్య, మనోహర్, శ్రీహరి, మోహన్ లాల్, రామ లక్ష్మమ్మ, కురుమూర్తి, రాజేష్, రాఘవేంద్ర, ముబీన్, మల్లయ్య నళిని, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**నేటి సత్యం శేర్లింగంపల్లి. జూన్ 17**124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడాలో ఇరవైరెండు లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు జి.ఎచ్. ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రాజేందర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



**నేటి సత్యం న్యూస్ ప్రతినిధి జూన్ 17 జల్ పల్లి:** మహేశ్వరం నియోజకవర్గ జలపల్లి మున్సిపల్ కార్పొరేషన్ శ్రీరామ కాలనీలో జేఏసీ ఏర్పాటు చేయడం జరిగింది. జేఏసీ చైర్మన్ గా మాజీ ఎంపీటీసీ కపిల్ గౌడ్ (వివేకానంద గౌడ్) ఎన్నుకోవడం జరిగింది. సందర్భంగా కపిల్ గౌడ్ మాట్లాడుతూ శ్రీరామ కాలనీ ఏర్పడి నాలుగు దశాబ్దాలు అవుతున్నా ఇప్పటివరకు పూర్తిగా అభివృద్ధి చెందలేదని అన్నారు. జేఏసీ ఏర్పాటు చేయడానికి ముఖ్య కారణం శ్రీరామ కాలనీ అభివృద్ధి చేయడమే లక్ష్యం అని చెప్పారు. జూన్ 21 శనివారం రోజున కమిటీ మెంబర్లను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. శ్రీరామ కాలనీలో సమస్యలు పరిష్కారం కోసం జేఏసీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. వాసు బాబు (ఎక్స్ ఆర్మీ) సూచనల మేరకు అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తామని అన్నారు మాజీ ఎంపీటీసీ కపిల్ గౌడ్ (వివేకానంద గౌడ్)

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
బుధవారం 18 జూన్ 2025

# కగార్ ఆపరేషన్ పేరుతో మధ్య భారతంలో కొనసాగిస్తున్న మానవ హననాన్ని తక్షణమే నిలిపివేసిచర్చలు జరపాలి.

**హైదరాబాద్. నేటి సత్యం. జూన్ 17**

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, రాజకీయ పార్టీల నాయకులు, పౌర హక్కులు, ప్రజా సంఘాల నేతలు ముక్తకంఠంతో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో పేదరికం, అంతరాలు,అసమానతలు ఉన్నంత కాలం కమ్యూనిజం, మావోయిజం, ఉంటుందని స్పష్టం చేశారు. పాలకులు ఉద్యమకారులను భౌతికంగా నిర్మూలించగలరేమో గానీ, కమ్యూనిజాన్ని, మావోయిజాన్ని అంతం చేయడం ఎవరితరం కాదని వక్తలు ఉద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వం దిగివచ్చేంత వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేయడంతో పాటు ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలో మహా ధర్నా నిర్వహించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్రంలోని ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్ ప్రభుత్వం తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ, శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. శాంతి చర్చల కమిటీ అధ్యక్షులు జస్టిస్ బి.చంద్రకుమార్, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ జి.హరగోపాల్, కందిమళ్ల ప్రతాపరెడ్డి అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ధర్నాలో 12 వామపక్ష పార్టీలతో పాటు కాంగ్రెస్, బిఆర్ యితర రాజకీయ పార్టీలు, పౌర హక్కుల, మానవ హక్కుల సంఘాలు, కార్మిక, రైతు, విద్యార్థి, యువజన, మహిళా, సాంస్కృతిక, ఆదివాసీ, దళిత, తదితర ప్రజా సంఘాలు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రం తక్షణమే కాల్పుల విమరణ ప్రకటించి, కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని నినదించారు. ఈ మహాధర్నాను ఉద్దేశించి సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభాపక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు, ఎంఎల్ నెల్లికంటి సత్యం, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్యపద్మ, ప్రముఖ సినీ నటులు ఆర్.నారాయణమూర్తి, కాంగ్రెస్ ఎంపిలు మల్లు రవి, ఎం.అనిల్ కుమార్ యాదవ్, టిపిసిసి నేతలు చలగాని దయాకర్, ఇందిరా శోభన్, సంధ్యారెడ్డి, కాల్వ సుజాత, టిజెఎస్ అధ్యక్షులు, ఎంఎల్ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, బిఆర్ ఎంఎల్ దాసోజు శ్రావణ్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కె.జి.రామచందర్, ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ (ఎం-ఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ రాజా, ఆర్ రాష్ట్ర కార్యదర్శి జె.జానకిరాములు, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, ఎస్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.మురహరి, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక మండలి చైర్మన్ వెన్నల గద్దర్, విసికె నాయకులు జిలకర శ్రీనివాస్, మాజీ ఎంఎల్ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, భారత్ బచావో ఆల్ ఇండియా నాయకులు డాక్టర్ ఎం.ఎఫ్.గోపీనాథ్, పౌరహక్కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, మానవ హక్కుల వేదిక (హెచ్ నాయకులు ఎస్.జీవన్ కుమార్, అరుణోదయ నాయకురాలు విమలక్క, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, టిఎస్ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్




ఎ.వినాయక రెడ్డి, తుడం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు బెల్లం నగేష్ ప్రసంగించారు. అంతకు ముందు మావోయిస్టులను అణిచివేసే పేరుతో 2024 జనవరి నుండి ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో ఆదివాసులతో పాటు మావోయిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తల హత్యకాండను కొనసాగిస్తూ గత 17 నెలల కాలంలో దాదాపు 540 మంది చంపివేశారని హత్యకాండను వెంటనే ఆపాలనే తీర్మానాన్ని ప్రవేశపెట్టగా మహాధర్నాలో పాల్గొన్న వ్యక్తులు, ఉద్యమకారులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

**చట్టబద్దంగా ప్రధాని, హెూంమంత్రి ముద్దాయిలు : కూనంనేని సాంబశివరావు**

గోద్రా ఘటనకు సంబంధించి ఈ దేశ రాజ్యాంగ బద్దంగా ఏర్పడిన చట్టాల ద్వారా ముద్దాయిగా పేర్కొన్నాబడ్డ వారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ అయితే ఈ దేశంలోని అణగారిన వర్గాల కోసం సర్వస్వం త్యాగం చేసి ఉద్యమాలు చేస్తున్న వారు మావోయిస్టులు అని కూనంనేని సాంబశివరావు అన్నారు. మావోయిస్టులు తప్పు చేస్తే రాజ్యాంగ బద్దంగా చట్ట ప్రకారం శిక్షించాలి తప్ప భౌతికంగా అంతం చేసే అధికారం మీకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. రేపో, మాపో నరేంద్ర మోదీ, అమిత్ చనిపోతే ఈ దేశంలో ఒక్క కన్నీటి చుక్కను కార్చే వారు కూడ ఉండరని అదే కమ్యూనిస్టులు చనిపోతే యావత్తు ప్రజల గుండెలు బరువెక్కుతాయని తెలిపారు. గతంలో ఫ్యూడల్ వ్యవస్థకు నిజాం నవాబు లాంటి వారు కాపాలగా ఉం నేడు ఫ్యూడల్ వ్యవస్థ కం అతి భయకరమైన నవీన రూపం సంతరించుకున్న కార్పొరేట్ వ్యవస్థకు ప్రధాని నరేంద్రమోదీ, హెూంమంత్రి అమిత్ కాపాల కుక్కలుగా కొమ్ము కాస్తున్నారని ధ్వజమెత్తారు. ఆనాటి బానిసత్వం, వెట్టి, ఉన్న నేడు కూడ ప్రభుత్వం అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగాల పేరుతో కోట్లాది మందితో వెట్టి చేయిస్తోందని మండి పడ్డారు. అలాంటి వారికి న్యాయం చేయాల్సిన ప్రభుత్వాలు వారి సమస్యలనుపై పోరాట శక్తులను అంతం చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని పేర్కొన్నారు. భూమి కోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా నిజాం మేడలు వంచి ప్రపంచ చరిత్రలోనే సువర్ణ, రక్తాక్షరాలతో లిఖించిబడిన మహోత్తర పోరాట గడ్డ హైదరాబాద్ వేదిక నుంచి ప్రధాని నరేంద్ర మోదీ, హెూంమంత్రి అమిత్ తాము సవాల్ విసుతున్నమన్నారు. కమ్యూనిజం అంతం చేయడం నియంతలైన ముసోలీ, హిట్లర్ కాలేదని, ఇప్పుడు అదే సిద్ధాంతాన్ని అనుసరిస్తున్న నరేంద్ర మోదీ, అమిత్ తరంకూడా కాదని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేందుకు ఎర్రజెండాలన్ని ఏకం కావాలని కూనంనేని సాంబశివరావు మరోసారి ఆకాంక్షించారు. ద్వారా ఎర్రకోటపై అరుణ పతాకం రెపరెపలాడడమే కాకుండా ఈ దేశ ప్రజలను ఆకాంక్ష నేరవేరుతుందన్నారు.

**మావోయిస్టులను కాదు వారి శవాలను చూసిన పాలకులకు భయమే : డాక్టర్ కె.నారాయణ**

డాక్టర్ కె.నారాయణ నారాయణ మాట్లాడుతూ మావొయిస్టుల చూడడం కాదు.. వారి శవాలను చూస్తేనే భయపడే పిరికి పందలు ఈ పాలకులని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల ముక్త్ భారత్ కాదు.. త్వరలోనే అమిత్ షా ముక్త్ భారత్ ఉద్యమాలు రాకుండ చూసుకోవాలని హెచ్చరించారు. పక్క దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్ వెల్లువెత్తిన ప్రజా ఉద్యమాలతో అక్కడ పాలకులకు ఏ గతి పట్టిందో కేంద్ర పాలకులు గుర్తుంచుకోవాలని సూచించారు. ఆ దేశంలో నియంత పాలనకు చరమ గీతం పాందుకు వామపక్షాలు, ప్రగతీశీల శక్తులు ఏకతాటిపైకి వచ్చిన మహోత్తరమైప ఉద్యమ ఎత్తుగడలతో సమరశీల పోరాటాలకు శ్రీకారం చుట్టాల్సిన సమయం ఆశనమైందన్నారు. నక్సలైట్లు, ఉగ్రవాదులు వేరని, ఏ జెండా లేని ఉగ్రవాదులతో కేంద్రం చర్చలకు సిద్దమైనప్పుడు రాజకీయ ఎజెండా ఉన్నా మావోయిస్టులతో చర్చించడానికి అభ్యంతరం ఏమిటాని నారాయణ ప్రశ్నించారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

# విధుల్లోకి తీసుకోవాలి ఎమ్మెల్యే కూనమిని సాంబశివరావు



**హైదరాబాద్. నేటి సత్యం. జూన్ 17**తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కళాశాలలో పనిచేస్తున్న 2500 లకు పైగా ఉన్న పార్ట్ టైమ్ పురుష ఉద్యోగులను అకారణంగా తొలగించిన విషయమై మళ్ళీ వారందరిని విధుల్లోకి యదావిధిగా తీసుకొనుట గురించి%జూ×% మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులో కొత్తగూడెం ఎంఎల్ఏ,%జూ×% రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు గారిని కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము అనగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాలలో పనిచేస్తున్న 2500 లకు పైగా ఉన్న ఉద్యోగులము పేద పిల్లల విద్య కోసం గత పది హేను సంవత్సరాలుగా చాలీచాలని జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాత్రింబవళ్లు అన్ని విధులను సక్రమంగా నిర్వహిస్తూ వస్తున్నాం. నైట్ డ్యూటీ హాలిడే డ్యూటీ డే డ్యూటీ మొదలగు ఎన్నో విధులను అక్కడున్న ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తూ వచ్చాము. కానీ ఈ సంవత్సరము నుండి బాలికల పాఠశాలలో పురుషులు ఎవరు కూడా పనిచేయరాదు అని జి.ఓ.నెం 1274 తీసుకు రావడం జరిగినది. అనాలోచిత జి.ఓ.నెం. లతో అనాలోచితమైన నిబంధనలతో మమ్మల్ని ఇంటర్ పరిక్షలు ముగిసిన తరువాత మమ్మల్ని రాత్రికి రాత్రి సాంఘీక సంక్షేమ గురుకుల సెక్రటరీ అయిన, అలుగు వర్షిణి ఐ.ఎ.యస్. గారు మమ్మల్ని కారణము లేకుండా విధుల నుంచి తొలగించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏ గురుకులంలో కూడా ఇలాంటి నిబంధనలు లేవు. కేవలం సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీలో మాత్రమే ఈ రకమైనటువంటి నిబంధనలతో మా జీవితాలను వీధి పాలు చేశారు. మిగతా గురుకులాల్లో పోలిస్తే పార్ట్ టైం ఉద్యోగులకు సాంఘిక సంక్షేమ గురుకులం లో ఇస్తున్న జీతాలు చాలా తక్కువగా ఉన్నాయి. అయిన కూడా పేద పిల్లల సంక్షేమం కోసం మేము రాత్రింబవళ్ళు కష్టపడుతూ దేశ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తు వచ్చాము. కానీ పురుష అభ్యర్థులనే సాకుతో మమ్మల్ని అందరినీ తొలగించి వీదిపాలు చేశారు. మిగితా గురుకులంలో లేని నిబంధనలు సాంఘిక సంక్షేమ గురుకులంలో ఎందుకు పెడుతున్నారు. దీనికంతటికీ కారణం సాఘిక సంక్షేమ గురుకుల సొసైటీ కార్యదర్సి అలుగు వర్చిని గారు మాత్రమే.

ఈ విషయానికి సంబంధించి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలోని ఎంతోమంది మంత్రులకు ఎమ్మెల్యేలకు అధికారులకు లెటర్లు ఇచ్చాము,ఎన్నో ప్రయత్నాలు చేసాము. కానీ మా బాధను ఎవరు పట్టించుకోవటం లేదు.

కాబట్టి దయచేసి ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాము. ముఖ్యమంత్రి ఉప ముఖ్య మంత్రి దగ్గరకు తీసుకెళ్లి మాకు న్యాయం చేయగలరని కోరుచున్నాము. దళిత పిల్లల పట్ల అలుగు వర్షిని గారు కక్షపూరితంగా ఎన్నో రకాల కొత్త కొత్త నిబందనలు పెడుతున్నారు.మమ్ములను యదావిధిగా విధుల్లోకి తీసుకునే విధంగా సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శిని కోరుతున్నాము గత సంవత్సరము కూడా జూన్ 2, తేదిన కూడా పార్ట్ టైం ఉద్యోగులను అందరినీ తొలగించారు. మంత్రి వర్యులు మరియు వివిధ జిల్లాలో ఉన్నటువంటి శాసన సభ్యులను మేమందరం కలిసి మా గోడు వెళ్ళబోసినాము, కావున మళ్ళి తిరిగి అందరిని 2 రోజులలో యధావిధంగా విదులకు తీపకున్నారు..

కాని ఈ సంవత్సరం కూడా మమ్మల్ని పార్ట్ టైం పురుష భోధన సిబ్బందిని మహిళా గురుకులలో పనిచేయకూడదని యస్.సి. గురుకుల సెక్రెటరి గారు ఇబ్బంది పెడుతున్నారు, కుటుంబాలు రోడ్డున పడినాయి. కావున పేద పిల్లల కోసం వారి భవిష్యత్తును అభివృద్ధికోసం మేము అందరం కూడ నిరంతరాయంగా 24 గంటలు రాత్రింబవళ్ళు కష్టపడి 100% రిజల్ట్ తీసుకొవస్తున్నాము. కావున మేము ఈ విషయం మీ దృష్టికి తీసుకొవస్తున్నాము. కాబట్టి మన రాష్ట్ర ప్రభుత్వముతో ముఖ్యమంత్రివర్యులు గౌ|| శ్రీ|| రేవంత్ రెడ్డిగారితో మాట్లాడి,మానవతా దృకృతంతో ఆలోచించి మా యొక్క కుటుంబాలను ఆధుకోగలరని మనవిచేశారు ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య,వెంకటస్వామి, ఉప్పలయ్య, వెంకటరెడ్డి, ప్రసాద్,సురేష్, మల్లయ్య,

## పంచాయతీరాజ్ శాఖ ఏ.ఈ అనుమతి లేకుండా చేతి పంపు కోసి వేత అంతా నా ఇష్టం అంటూ కోసివేతకు అనుమతి ఇచ్చిన అధికార పార్టీమండల నాయకుడు మిషన్ భగీరథ నీళ్లు సరఫరా చేసే పైపులకు చిన్న చిన్న మరమ్మతులు, అంతరాయం వచ్చినప్పుడు మేము ఎక్కడికి వెళ్లి నీళ్లు తెచ్చుకోవాలని ప్రశ్నిస్తున్న దళితులు



**నేటి సత్యం జూన్ 17 నర్సింహులపేట** మండల ప్రతినిధి కొమిరె యాకయ్య కేంద్రంలోని దళిత కాలనీలకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కింద సిసి రోడ్లు మంజూరు కాగా నిర్ణీత ప్రాంతాలలో సిసి రోడ్లు పోయడం జరుగుతుంది, సీసీ రోడ్లు పోయడానికి ట్యాంకర్ ద్వారా రెడీమిక్స్ తరలిస్తున్నారు పోయేటువంటి లారీకి అడ్డుగా లేకున్నా, చేతి పంపు అడ్డుగా ఉందని సదర్ కాంట్రాక్టర్ చరవాణి ద్వారా అధికార పార్టీ మండల నాయకుని కి తెలుపగా సదరు అధికార పార్టీ నాయకుడు చేతి పంపును తొలగించండి అని ఫోన్ లోనే ఆర్డర్ పాస్ చేయగా, ఆర్డర్ వచ్చిందే తడువుగా వెంటనే చేతి పంపును కటింగ్ చేయడం జరిగింది. మాకాలనీవాసుల యొక్క అభిప్రాయాలు తెలుసుకోకుండానే చేతి పంపును కటింగ్ చేయడం ఏమిటని, మిషన్ భగీరథ పైప్ లైన్లు మరమ్మతులు జరుగుతున్నప్పుడు మూడు నాలుగు రోజులు కాలనీకి నీళ్లు లేక నానా అవస్థలు పడుతున్నామని, భవిష్యత్తులో నీటి ఎద్దడి ఏర్పడినప్పుడు నీళ్లు ఎక్కడి నుండి తెచ్చుకోవాలని, చేతిపంపు ఉన్నట్లయితే చేతి పంపు నీరే ఉపయోగించుకునే వాళ్ళమని, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూరు శ్రీపాల్ మాదిగ మరియు కాలనీవాసులు సంబంధిత కాంట్రాక్టర్ ను ప్రశ్నించగా మండల పార్టీ నాయకుడి ఆదేశానుసారం మేము చేతి పంపు కటింగ్ చేసిన తప్ప, మాకు రోడ్డు పోసుకోవడానికి అడ్డు కూడా లేదని తెలియజేశారు, చేతి పంపు కటింగ్ విషయమై పంచాయతీరాజ్ శాఖ ఏ ఈ కి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ కు, గ్రామపంచాయతీ కార్యదర్శికి సిబ్బందికి గాని ఎలాంటి సమాచారం అందించకుండా చేతి పంపు తొలగింపునకు ఆజ్ఞాపించిన మండల నాయకుడే తిరిగి చేతి పంపును పునరుద్ధరించాలని దూరు శ్రీపాల్ కాలనీవాసులు డిమాండ్ చేశారు, పునరుద్ధరించని యెడల ఇట్టి విషయంపై, పంచాయతి రాజ్ శాఖ ఎస్. ఈ, మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొమిరె ఉపేందర్, దూరు నవీన్, దూరు ఉప్పలయ్య, ఏర్పుల ఐలయ్య, నకిరేకంటి యాకయ్య, ఇర్రి రామస్వామి, ఏర్పుల వెంకటమ్మ, దూరు ఉప్పలమ్మ, ఏర్పుల భద్రమ్మ, దూరు అజయ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## పోస్ట్ ఇచ్చి మా కుటుంబాన్ని ఆదుకోండి



**నేటి సత్యం నర్సింహులపేట జూన్ 17** మండల మండల ప్రతినిధి కొమిరి యాకయ్య కేంద్రానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ తూడిమాణిక్యం గత నెల10-5-2025 రోజున ఉపాధి హామీ కూలీలతో పని చేపిస్తూ వడదెబ్బ తగిలి తీవ్ర అస్వస్థకు గురికాగా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ఫీల్డ్ అసిస్టెంట్ మరణించిన విషయంపాఠకులకు విధితమే, ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు తిరిగి మా కుటుంబం లో ఒక్కరికి ఇప్పించి, విధి నిర్వహణలో తన భర్త మరణించినందుకుగాను ఎక్స్ గ్రేసియో ఇప్పించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని, తనకి ఇద్దరు కూతుర్లు మాది నిరుపేద కుటుంబమనిఫీల్డ్ అసిస్టెంట్ భార్య తూడి కళ్యాణి మంగళవారం రోజున ఎంపీడీవో కిన్నెర యాకయ్యకు వినతి పత్రం సమర్పించి వేడుకున్నది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు రాములు, వీరన్న,టి.ఏ లు, కంప్యూటర్ ఆపరేటర్స్, సిబ్బంది, మరియు తూడి వెంకన్న మొదలగు వారు పాల్గొన్నారు

## ప్రణాళికతో మెరుగదల సాధ్యం.. క్రెడిట్ స్కోర్ పెంచుకోవడం చాలా సింపుల్

ఆర్థిక నిర్ణయాలు చిన్నవైనా, పెద్దవైనా తరచూ ఒక కీలకమైన అంశం మీద ఆధారపడి ఉంటాయి. ముఖ్యంగా పెరుగుతున్న ఖర్చులు, అవసరాల నేపథ్యంలో అప్పు తీసుకోవడం అనేది పరిపాటిగా మారింది. అయితే బ్యాంకులు ఇటీవల క్రెడిట్ స్కోర్ ఆధారంగా రుణాలు మంజూరు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో క్రెడిట్ స్కోర్ మెరుగుదల నిపుణులు చెప్పే టిప్స్‌ను ఓ సారి తెలుసుకుందాం.

%ఒక వ్యక్తి డబ్బు నిర్వహణ, క్రెడిట్ నిర్వహణ, ఖర్చు తనిఖీ వంటి అంశాలపై ఆధారపడి క్రెడిట్ స్కోర్ ఉంటుంది. అయితే క్రెడిట్ స్కోర్‌పై ప్రజలకు అవగాహన పెరుగుతున్నా కొన్ని తప్పుల వల్ల స్కోర్ గణనీయంగా పడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. క్రెడిట్ స్కోరు అనేది కేవలం ఒక సంఖ్య కాదని, రుణగ్రహీత క్రెడిట్ ప్రవర్తన, తిరిగి చెల్లించే అలవాట్లతో పాటు మొత్తం ఆర్థిక విశ్వసనీయతను సూచిస్తుంది. క్రెడిట్ స్కోర్‌లు ఆర్థిక విశ్వసనీయతకు ఒక స్నాప్‌షాట్‌ను అందిస్తున్నప్పటికీ అవి మీరు ఆర్థికంగా అప్రమత్తంగా ఉండటానికి, మీ స్టేటస్ గురించి తెలుసుకోవడంలో సహాయపడే సాధనంగా కూడా పనిచేస్తాయి.

క్రెడిట్ విలువను ప్రభావితం చేసే అంశాలను అర్థం చేసుకోవడం ప్రారంభం మాత్రమే, ఆ జ్ఞానం రోజువారీ ఆర్థిక నిర్ణయాలలో ఎలా వర్తింపజేయాలనే విషయం చాలా మందికి తెలియదు. కొత్త క్రెడిట్ కార్డ్ ఆఫర్‌ను అంచనా వేయడం, రుణం కోసం ప్రణాళిక వేయడం లేదా నెలవారీ ఖర్చులను నిర్వహించడం వంటి వాటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. బలమైన క్రెడిట్ ప్రొఫైల్, ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్ స్థిరమైన క్రెడిట్ క్రమశిక్షణ ద్వారా నిర్మితమవుతాయి. సకాలంలో, పూర్తిగా బకాయిలను చెల్లించడం అనేది ఆరోగ్యకరమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్మించాలని సూచిస్తున్నారు. అలాగే సకాలంలో చెల్లింపులు రుణదాతలకు విశ్వసనీయతను సూచిస్తాయి. భవిష్యత్తులో మెరుగైన క్రెడిట్ సౌకర్యాలకు మార్గం సుగమం చేస్తాయి. క్రెడిట్ స్కోర్ ఎడ్యుకేషన్ కూడా చురుకైన క్రెడిట్ నిర్వహణను ప్రోత్సహిస్తుంది. క్రెడిట్ నివేదికలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం ద్వారా వ్యత్యాసాలను గుర్తించవచ్చు. అలాగే వారి పురోగతిని ట్రాక్ చేయవచ్చు. దేశవ్యాప్తంగా క్రెడిట్ యాక్సెస్ విస్తరిస్తున్నందున ఆర్థిక అవగాహనను బలోపేతం చేయడానికి సంబంధించిన ప్రాముఖ్యత కూడా పెరుగుతుంది. దీనికి ప్రతిస్పందనగా, క్రెడిట్ బ్యూరోలు, రుణదాతలు మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ఆర్థిక సమాచారాన్ని సరళీకృతం చేయడానికి, బాధ్యతాయుతమైన రుణాలను ప్రోత్సహించడానికి మరియు క్రెడిట్ నివేదికలను మరింత అందుబాటులోకి తీసుకువస్తున్నాయి.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
బుధవారం 18 జూన్ 2025

# రాముడు నడయాడిన 'రామతీర్థం'



**భక్తుల కొంగు బంగారంగా.. మెట్ట ప్రాంత ఆరాధ్య దైవంగా.. పతిభక్తికి ప్రతిరూపంగా.. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా.. అంటరానితనం నిర్మూలనకర్తగా.. వలస వాసుల వరాల తల్లిగా విరాజిల్లుతున్న నర్రవాడ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుంచి 27 వరకు జరగనున్నాయి. ఏటా జ్యేష్ట మాసంలో వచ్చే పౌర్ణమి దాటిన మొదటి ఆదివారం నుంచి గురువారం వరకు ఐదు రోజుల పాటు ఘనంగా జరుగుతాయి. ఉత్సవాలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన వారు హాజరవుతారు. లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో దేవదాయ శాఖ అధికారులు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.**

వెంగమాంబ చరిత్ర

దుత్తలూరు మండలం నర్రవాడ పంచాయతీ మజరా గ్రామమైన వడ్డిపాళెం వాస్తవ్యులైన పచ్చవ వెంగమనాయుడు, సాయమ్మ దంపతులకు కుల దైవమైన రేణుకాదేవి అనుగ్రహంతో వెంగమాంబ జన్మించింది. వెంగమాంబకు చిన్నతనం నుంచే ఆధ్యాత్మిక చింతన ఉండేది. వెంగమాంబకు నర్రవాడకు చెందిన వేమూరి గురవయ్యతో తల్లిదండ్రులు వివాహం జరిపించారు. వివాహానంతరం భర్తకు అనుకూలంగా ఉంటూ ఆదర్శ దంపతులుగా ఉండేవారు. కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడేవారు. అభాగ్యులను ఆదుకుంటూ ఆదర్శ గ ృహిణిగా నిలిచారు. అగ్రవర్ణాలు దళితులను మంచినీటి బావుల వద్దకు రాకూడదనే సమయంలో ఈమె నీటిని చేది దళితులకు అందించేవారు. వారి కోసం బావిని కూడా తవ్వారు.

ఇప్పటికీ ఆ బావిని వేమూరి వారి బావిగా పిలుస్తున్నారు. ఒక రోజు ఆమె భర్త గురవయ్యనాయుడు పశువులను మేపేందుకు గ్రామ సమీపంలోని అడవికి వెళ్లారు. దీన్నే దొడ్డకొండ అంటారు. అదే సమయాన వెంగమాంబ స్నేహితులతో కలిసి గడ్డికోసం అడవికి వెళ్లారు. ఇంతలో అకస్మాత్తుగా దొంగలు వచ్చి వెంగమాంబ, స్నేహితులను అటకాయించారు. దీంతో బిగ్గరగా కేకలు వేశారు. అడవిలో ఉన్న గురవయ్య ఒక్క ఉదుటున అక్కడికి చేరుకుని దొంగలతో తలపడ్డారు. దొంగలందర్నీ హతమార్చగా ఒక దొంగ చాటుగా ఈటెతో గురవయ్య గుండెకు విసిరాడు. దీంతో గురవయ్యకు తీవ్రగాయమై రక్తస్రావమై స్ప ృహ కోల్పోయారు. మూడు రోజుల పాటు భార్య వెంగమాంబ, గ్రామస్తులు ఎన్ని సపర్యలు చేసినా స్ప ృహలోకి రాలేదు.

దీంతో వెంగమాంబ తన భర్త మరణించకముందే ముత్తయిదువుగా అగ్నిగుండ ప్రవేశం చేయాలని నిర్ణయించుకొని తల్లిదండ్రులు, గ్రామస్తులను ఒప్పించారు. నర్రవాడ గ్రామంలోని మధ్యభాగాన అందరూ చూస్తుండగానే అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఆమె అగ్నిగుండ ప్రవేశం చేసిన తెల్లవారి అక్కడ వెంగమాంబ మంగళసూత్రాలు, పైటకొంగు కాలకుండా గ్రామస్తులకు కనిపించాయి. అనంతరం వెంగమాంబ తన స్నేహితురాలైన తుమ్మల పెదవెంగమ్మ, వెంగమాంబ బావగారైన ముసలయ్యనాయుడికి కల్లో కనిపించి తనకో దేవాలయాన్ని నిర్మించాలని కోరారు. అనంతరం వెంగమాంబకు దేవాలయాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ఏటా అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.

అమ్మ పెట్టుబడితో వ్యాపారంలో అధిక ఆదాయాలు

వెంగమాంబ పేరంటాలు దేవస్థానం తరఫున అమ్మవారి నగదును భక్తులకు అందజేస్తారు. భక్తులు రూ.100 చెల్లిస్తే అమ్మవారి నగదును చిల్లర రూపంలో రూ.80 అందజేస్తారు. ఈ నగదును వ్యాపార పెట్టుబడిలో కలపగా అధిక ఆదాయాలు వస్తాయనేది భక్తుల నమ్మకం. ఈ విధంగా అధిక ఆదాయాలు పొందిన భక్తులు అమ్మవారి దేవస్థాన అభివ ృద్ధికి తమ వంతు కానుకలను అందిస్తున్నారు. అమ్మవారి పేరుతో పలు జిల్లాలు, రాష్ట్రాల్లో వ్యాపార సంస్థలు, హొటళ్లు నడుస్తున్నాయి.


దేవస్థానానికి చేరుకునేదిలా..

దుత్తలూరు మండలం నర్రవాడలో దేవస్థానం ఉంది. ఇక్కడికి చేరుకోవాలంటే నెల్లూరు నుంచి దుత్తలూరు మీదుగా పామూరు వెళ్లే మార్గంలో నర్రవాడలో దిగాలి. ఒంగోలు నుంచి కందుకూరు మీదుగా దుత్తలూరు వెళ్లే మార్గాన, కడప నుంచి బద్వేలు, ఉదయగిరి, దుత్తలూరు మీదుగా పామూరు వెళ్లే మార్గాన, పోరుమామిళ్ల నుంచి సీతారామపురం, ఉదయగిరి, దుత్తలూరు మీదుగా పామూరు మార్గాన నర్రవాడకు చేరుకోవాలి.

బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు

ఐదు రోజుల పాటు జరిగే అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 23న నిలుపు కార్యక్రమంతో ప్రారంభంకానున్నాయి. అదే రోజున సంతానం లేని మహిళలు అమ్మవారి ముందు వరపడతారు. 24న వెంగమాంబ, గురవయ్య రథోత్సవం, సంతానం లేనివారు వరపడతారు. 25న రథోత్సవం, 26న ఉదయం వెంగమాంబ, గురవయ్య కల్యాణోత్సవం, పసుపు, కుంకుమ ఉత్స వం, రాత్రికి ప్రదానోత్సవం, వివిధ సాంస్క ృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఉత్సవాల్లో చివరి రోజైన 27న పొంగళ్లు, ఎడ్ల బండలాగుడు పందేలు, తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సారి బ్రహ్మోత్సవాలు జరిగే అన్ని రోజుల్లో అన్నదా న, ప్రత్యేక సాంస్క ృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

# వేదమంత్రాల శక్తికి మూలం?




మంత్రాలకు చింతకాయలు రాలుతాయా? అని ప్రశ్నించే వారు వేదమంత్రాల మహాబలానికి మూలం తెలుసుకోవాలి. వేదాల జ్ఞానసంపదనుబట్టే దాని గొప్పతనం అర్థమవుతుంది. స ృష్టితోపాటు ఉద్భవించినట్టుగా భావిస్తున్న వేదవిజ్ఞాన సారాన్ని ఆనాటి మహర్షులే కనుక గ్రహించి మానవజాతికి అందించక పోయుంటే ఇవాళ భూమిపై ఈ కాస్త ధర్మమైనా నిలిచేది కాదని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. అప్పుడు మానవుల జీవితాలు తెరచాపల్లేని నావల్లా అగమ్యగోచరం, నిరర్థకమేకాక నిస్సారమయ్యేవనీ వారంటారు. వేదవాఙ్మయం ఎప్పుడు, ఎలా పుట్టిందనడానికి ఇప్పటికే కొన్ని భావనలు ప్రచారంలోకి వచ్చాయి. ఎవరికి వారు ఏదో ఒక ఆధారాన్నిబట్టి నిర్ధారిస్తున్నారు. శాస్త్రీయ మూలాధారమే అత్యంత ప్రామాణికమవుతుంది. న్యూఢిల్లీకి చెందిన రిటైర్డ్ సీనియర్ ప్రొఫెసర్ ఏవీ మొహరిర్ వెలిబుచ్చిన ఇటీవలి ప్రతిపాదన ఈ కోణంలో ఆలోచింప చేసేదిగా ఉంది. ప్రపంచంలోనే అతిప్రాచీనమైన ఆధ్యాత్మిక తత్వంగా అద్వైత సిద్ధాంతాన్ని పేర్కొంటూనే, వేదమంత్రాలు స ృష్టి ఆరంభంలో విశ్వశక్తి ప్రేరణతోనే అత్యంత ప్రాక ృతికంగా ఆవిర్భవించినట్లు ఆయన తెలిపారు.

వేదాలు అపౌరుషేయాలని (ఎవరూ రాయనివి) భారతీయ తత్వవేత్తలు ఏనాడో తేల్చారు. మన పౌరాణికాల ప్రకారం ప్రళయాలు-ప్రణవాలు (స ృష్టి ఆరంభం) ఒక మహాకాలచక్రంలో భాగం. గత ప్రళయం తర్వాత క ృతయుగంతో మొదలై త్రేతా, ద్వాపర, కలి యుగాల పిమ్మట మళ్లీ ప్రళయం సంభవిస్తుంది. ఈ క ృతయుగ కాలం మొదట్లోనే శ్రీమహావిష్ణువు మత్స్యావతారం దాల్చి, వేదాలను ఎత్తుకెళ్లిన సోమకాసురుడు అనే రాక్షసుని వధించి వాటిని రక్షించాడు. కాబట్టి, అవి తొలియుగం నాటికే వున్నట్టుగా భావించాలి. హైందవ విశ్వాసం మేరకు క ృత(సత్య) యుగంతో స ృష్టి ప్రారంభమై ఇప్పటికీ అనేక లక్షల సంవత్సరాలు అయింది. వేదాల స ృష్టికర్త బ్రహ్మదేవుడే అన్న పౌరాణిక కథా వాడుకలో ఉంది. వేదనాగరికత క్రీ.పూ.1200 సంవత్సరం నాటిదని కొందరు, కాదు క్రీ.పూ.4000 సంవత్సరాల కిందటిదని మరి కొందరు భావిస్తున్నారు. వేదకాలం విషయంలో భిన్నాభిప్రాయాలున్నప్పటికీ అత్యధిక హైందవులు ఇవి అనాదిగా ఉన్నవేనని విశ్వసిస్తున్నారు. ప్రత్యేకించి ఎవరూ రాసినవి కాకపోయినా, లభ్యమవుతున్న సాహిత్య, చారిత్రకాది ఆధారాల మేరకు సంస్క ృత భాషలోనే వేదవాఙ్మయమంతా గ్రంథస్తం అయిందన్నది స్పష్టం. అసలు, ఈ దేవభాష (సంస్కృతం)లోకి వేదాలు ఎలా రూపాంతరం చెందాయి? ఎవరూ రాయకపోతే వీటికి అక్షరరూపు ఎలా సిద్ధించింది? అన్న ప్రశ్నలకు రిటైర్డ్ ప్రొఫెసర్ ఏవీ మొహరిర్ విపులమైన అభిప్రాయాన్నే వ్యక్తంచేశారు. కిందటేడాది (2018) అక్టోబర్ 1-7 మధ్య వెలువడిన యూనివర్సిటీ ఆయన పరిశోధనాత్మక వ్యాసం (సైన్స్, స్పిరిచువాలిటీ అండ్ గాడ్: యాన్ అటెంప్టెడ్ సింథసెస్) ఈ విషయాన్ని సమగ్రంగా చర్చించింది. న్యూఢిల్లీలోని ఐఏఆర్ఐ (ఇండియన్ అగ్రికల్చరల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్)కు చెందిన డివిజన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఫిజిక్స్‌కు అధిపతిగా, డీన్‌గా పనిచేసి ఆయన రిటైరయ్యారు. వేదాలు అనాదిగా ఉన్నవన్న సనాతన వాదుల అభిప్రాయాన్ని ఏకీభవించే రీతిలోనే ఆయన అభిప్రాయం ఉండడం గమనార్హం.

# సాయి సందేశం 'సబ్‌కా మాలిక్ ఏక్'

**సబ్‌కా మాలిక్ ఏక్ అన్న సందేశంతో యావత్ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన సాయి భగవాన్ మందిరం మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా షిర్డిలో ఉంది. ఫకీర్ అవతారంలో అనేక మహిమలు ప్రదర్శించిన సాయినాథుడు ఇప్పటికీ సమాధి నుంచే భక్తులకు అభయమిస్తాడని అసంఖ్యాక సాయి భక్తుల నమ్మకం. సాయి మందిరాన్ని దర్శించుకునేందుకు రోజు వేలాది భక్తులు షిర్డికి వస్తుంటారు.**



**శ్రద్ధ, సబూరి ..** శ్రద్ధ అంటే విశ్వాసం, భక్తి, సబూరి అంటే ఓర్పు, సాధన సందేశాలతో మానవాళికి అమూల్యమైన శాంతి సందేశాన్ని ఇచ్చారు. సాయినాథుడు ఎక్కడ జన్మించారు అన్న అంశంపై వేర్వేరు వాదనలు ఉన్నాయి. అహ్మద్‌నగర్ జిల్లాలోనే 19 శతాబ్దంలో జన్మించినట్టు కొందరు పర్భానీ జిల్లాలో జన్మించినట్టు మరికొందరు పేర్కొంటారు. అయితే ఈ వాదనలను పక్కనబెడితే హిందూ, ముస్లింల మధ్య సఖ్యతకు క ృషి చేసిన మహనీయుల్లో ఆయన అగ్రగణ్యుడు.

షిర్డిలోని పాత మసీదు మందిరాన్నే తన నివాసంగా చేసుకొని మత సామరస్యత కోసం శ్రమించారు. ఇప్పుడు ఆ మందిరాన్ని ద్వారకామాయిగా పిలుస్తున్నారు. సమాధి మందిరం పక్కన ఉన్న గురుస్థానంలో ఆయన కూర్చొని ఉండేవారు. తొలిసారిగా 1854లో బాలసాయిని వీక్షించిన గ్రామస్థులు ఆశ్చర్యపోయారు. ఎప్పుడూ ధ్యానంలో ఉండే సాయిని అనేక ప్రశ్నలు అడిగేవారు. అనంతరం ఆయన కొంతకాలం కనిపించలేదు.

**ఆవో సాయి..** షిర్డి గ్రామంలోని ఖండోబా మందిరంలో మహాల్సాపతి పూజరిగా ఉండేవారు. ఒకసారి సాయి ఆ గ్రామంలోకి తిరిగి ప్రవేశించారు. ఆయనను చూసిన మహాల్సాపతి ఆవో సాయి అని ఆహ్వానించారు. దీంతో ఆయన నామం సాయిగా స్థిరపడింది. భగవుంతునికి ఎలాంటి పేర్లు ఉండవు. భక్తులు ఏ పేరుతో పిలిస్తే పలుకుతారు అదే రీతిలో సాయిబాబాగా ప్రఖ్యాతిచెందారు. సాయి మహిమలను వీక్షించిన అనేక మంది ఆయన శిష్యులుగా మారారు. మహాల్సాపతి, శ్యామ, హరి సీతారాం, దామోదర్... తదితరులు ఆయన శిష్యగణంలో ఉండేవారు.

స్వామివారి మహిమలు దేశమంతటా వ్యాపించడంతో అనేకమంది భక్తులు షిర్డికి రావడం ప్రారంభించారు. 1918లో ఆయన సమాధి చెందారు. అయితే సమాధి నుంచే భక్తులను అభయమిస్తుంటాను అన్న ఆయన దివ్య వ్యాఖ్యల ఫలితంగా షిర్డిక్షేత్రం భక్తజన క్షేత్రంగా మారిపోయింది.

**సమాధిమందిర నిర్మాణం:** బాబా భక్తులలో నాగ్‌పూర్‌కు చెందిన గోపాల్‌రావు బూటి ఒకరు. ఆయన కలలో స్వామి కనిపించి తనకు సమాధి మందిరాన్ని నిర్మించమని కోరారు. దీంతో బూటి ఆయనకు మందిరాన్ని నిర్మించారు. అదే మనం నేడు చూస్తున్న సమాధి మందిరం. షిర్డి ప్రవేశమే అన్ని పాపాలకు పరిహారం అన్న బాబా సూక్తికి అనుగుణంగా రోజు వేల మంది భక్తులు సాయి సన్నిధానానికి వస్తుంటారు. మందిర ప్రవేశంతోనే స్వామి దివ్యమంగళ స్వరూపాన్ని వీక్షిస్తూ దివ్యానుభూతి చెందుతారు. ద్వారకామాయితో పాటు చావడి, గురుస్థానం, నందదీప్, లెండి గార్డెన్స్... తదితర ప్రాంతాలను మనం చూడవచ్చు. ఈ ప్రదేశాల్లో సాయి నడియాడిన అంశం మనకు గుర్తుకు వస్తే మనస్సులో




ఆధ్యాత్మిక భావన అలముకుంటుంది. సాయి సంస్థాన్ వారు బాబా వస్తువులతో ప్రత్యేకంగా ఒక ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. వీటిని కూడా వీక్షించవచ్చు.

**వసతి సౌకర్యం ...**

సంస్థాన్ వారు అనేక వసతి సముదాయాలను నిర్వహిస్తున్నారు. వీటిని ఆన్‌లైన్ ద్వారా ముందుగానే రిజర్వ్ చేసుకోవచ్చు,

ప్రైవేటు వసతి గ ృహాలు ఎక్కువగా ఉన్నాయి. భక్తులు వారి ఆర్థిక స్థోమతకు తగినట్టుగా గదులను తీసుకోవచ్చు.

**ఎలా చేరుకోవచ్చు ..**

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి షిర్డికి రైలు, బస్సు సౌకర్యముంది.

హైదరాబాద్ నుంచి అజంతా ఎక్స్‌ప్రెస్, సాయినగర్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. అజంతా ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లేవారు నాగర్‌సోల్ స్టేషన్‌లో దిగాలి. అక్కడ నుంచి షిర్డికి అనేక వాహనాలు ఉంటాయి.

సాయినగర్ ఎక్స్‌ప్రెస్‌లో వెళితే నేరుగా షిర్డి చేరుకోవచ్చు.

షిర్డి సమీపంలో విమానాశ్రయాన్ని నిర్మించారు. ఇప్పటికే పలు విమాన కంపెనీలు సర్వీసులను అందిస్తున్నాయి.

ఔరంగాబాద్ విమానాశ్రయంలో దిగి వాహనాల ద్వారా షిర్డి చేరుకోవచ్చు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
బుధవారం 18 జూన్ 2025

# మచ్చలేని అందమైన చర్మం కోసం కత్రినా కైఫ్ ఏంచేస్తుందంటే?





నాలుగు పదుల వయస్సులోనూ అందంలో ఏమాత్రం తక్కువ కాకుండా కుర్ర హీరోయిన్లకు పోటీ ఇస్తోంది కత్రినా కైఫ్. వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. ఈ బ్యూటీ అందానికి ఫిదా అవ్వాల్సిందే. ఈ బ్యూటీ ఎంతో అందమైన చర్మాన్ని ప్రతి ఒక్కరూ ఇష్టపడతారు. అలాంటి మచ్చలేని, అందమైన, మెరుపునిచ్చే చర్మం కోసం రోజూ కత్రినా కైఫ్ ఏం చేస్తుందో తెలుసా? తాజాగా ఈ బ్యూటీ తన స్కిన్ కేర్ రొటీన్ ఏంటో వెల్లడించింది. కత్రినా చర్మంలా మీకు కూడా సహజమైన మెరుపునిచ్చే ముఖం కావాలంటే కత్రీనా ఫాలో అవుతున్న ఈ సీక్రెట్స్ మీరూ ఫాలో అవండి.

**కత్రినా అందాల రహస్యం:**

**కత్రినా అందానికి ప్రధాన సోర్స్ కిచెన్.**

చర్మాన్ని ఆరోగ్యంగా, రిఫ్రెష్‌గా ఉంచడానికి వంటగదిలో దొరికే రెండు వస్తువులను ఎక్కువగా ఉపయోగిస్తుంది. ఒకటి ఓట్స్, రెండోది తేనె. ఓట్స్ ను మెత్తగా చేసి అందులో తేనె బాగా కలిపి ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్ లా వేసుకుంటానని కత్రినా కైఫ్ చెప్పింది.

**కృతి సనన్ లాంటి మెరిసే చర్మం కావాలా?**

**ఈ బ్యూటీ రోజూ ఏం చేస్తుందో..**

**మీరూ అదే చేయండి ఐస్ వాష్:**

రోజూ ఉదయం నిద్రలేవగానే పఫ్ఫీనెస్ ను, మంటను తగ్గించడానికి కత్రినా కైఫ్ ప్రత్యేక ఐస్ వాష్ చేసుకుంటుంది.

నిద్రలేచిన తర్వాత ఒక పెద్ద గిన్నెలో ఐస్ క్యూబ్స్ వేసుకుంటుంది. దానిలో కొన్ని నీటిని కలిపి అందులో తన ముఖాన్ని ముంచుతుంది. దీని వల్ల మంట పోతుందని, పఫ్ఫీనెస్ తొలగిపోతుందని కత్రినా చెప్పింది.

**పుష్ప హీరోయిన్ రష్మిక మందన్న ఫ్యాషన్ సెన్స్ కు హ్యాట్సాఫ్:**

వార్డ్‌రోబ్‌లో ఖరీదైన బ్రాండెడ్ సెక్సీ దుస్తులు.. వ్యాయామం, ఆహారం: మంచి చర్మం కోసం, మెరుగైన ఆరోగ్యం కోసం మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చు. ఆరోగ్యకరమైన వ్యక్తి ముఖం ప్రకాశవంతంగా కనిపిస్తుంది. అందుకే కత్రినా వ్యాయామం, ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. తాను ఎప్పుడూ వ్యాయామం చేయకుండా ఉండదు. అలాగే కచ్చితంగా డైట్ పాటిస్తుంది. కత్రినా కైఫ్ మాక్రోబయోటిక్ డైట్ ని అనుసరిస్తుంది. ప్రతి 2 గంటలకు తాజాగా ఉడికించిన కూరగాయలు, పండ్లను తీసుకుంటుంటుంది. కార్బోహైడ్రేట్లకు పూర్తిగా దూరంగా ఉంటుంది. అలాగే ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకుంటుంది.

# చెప్పండి.. నోరు విప్పండి!

సెక్స్.. మనదేశంలో అచ్చమైన బూతుపదం. పిల్లల ముందు పలకడానికి కూడా ఇష్టపడం. కానీ, పోర్నోగ్రఫీ చూసేవాళ్ల సంఖ్య మాత్రం ఇక్కడే ఎక్కువ. అత్యాచారాలు, పసిపిల్లల మీద పాశవిక దాడులూ అధికమే. కారణం? లైంగిక విద్య లేకపోవడమే అంటారు సెక్స్ ఎడ్యుకేటర్ అంజూ కిష్. పిల్లలకు చెప్పాల్సిన వయసులో, చెప్పాల్సిన విషయాలు చెప్పకపోవడం అనేక విపరిణామాలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. 'అన్‌టబూ' అనే సంస్థను ఏర్పాటుచేసి, బాల్యానికి అవగాహన కల్పిస్తున్నారు.తోటి పిల్లలతో ఆడుకుంటూ ఏదో అనకూడని మాట అన్నాడనే కోపంతో మంజుల తన కొడుకును ఎడాపెడా వాయించేసింది. కొద్ది సేపటి తర్వాత 'పాపం చిన్న పిల్లాడు. వాడికేం తెలుసు. నేనే తొందరపడి కొట్టేశాను' అంటూ బాధపడిపోయింది.కావ్యకు పదేండ్ల కూతురు ఉంది. స్కూల్లో చాలా చురుకు. కాకపోతే ఈ మధ్య బడికి వెళ్లాలంటేనే భయపడిపోతున్నది. ఏమైందని ఆరా తీస్తే.. టీచర్ కొట్టిందని చెప్పింది. స్కూల్‌కు వెళ్లి ఎందుకు కొట్టారని నిలదీస్తే.. పిల్లలను నిక్‌నేమ్‌లతో పిలుస్తున్నదని టీచర్ ఫిర్యాదు చేసింది. అందులో తప్పేముందని కావ్య ప్రశ్నించింది. కానీ, అవన్నీ అసభ్యమైన పదాలే! కావ్య మైండ్ బ్లాంక్ అయిపోయింది. '..పై రెండు సందర్భాల్లోనూ తప్పు పిల్లలది కాదు. వారికి సరైన అవగాహన కల్పించని తల్లిదండ్రులు, టీచర్లదే' అంటారు అంజు కిష్. బూతులు మాట్లాడకూడదు అని పిల్లలకు బుద్ధులు చెప్తారు. కానీ, వాటిని బూతు పదాలని ఎందుకంటారు? దేని అర్థం ఏమిటి? అని మాత్రం విడమరచి చెప్పరు. అంతేకాదు.. చిన్నపిల్లల జననాంగాలకు నిక్‌నేమ్‌లు, పెట్ నేమ్‌లు పెట్టి పిలవడం, పిల్లలకు కూడా అలాగే అలవాటు చేయడం వల్ల.. అదే అసలు పేరేమో అనుకొని.. ఎక్కడ పడితే అక్కడ మాట్లాడేస్తుంటారు. ఇది సరికాదు. చిన్న వయసు నుంచే సెక్స్ ఎడ్యుకేషన్‌లో భాగంగా ఇవన్నీ అర్థమయ్యేలా చెప్పాలి. సరైన పదజాలాన్ని పరిచయం చేయాలి. అంజు చెప్పేదీ ఇదే.



**మనం కాక ఇంకెవరు?**

'టీవీలో ఏదైనా ప్రోగ్రామ్ చూసేటప్పుడు అశ్లీల సన్నివేశాలు, డైలాగులు వస్తే.. పిల్లలు చూడొద్దనే ఉద్దేశంతో వెంటనే ఛానల్ మార్చేస్తుంటారు. చూస్తే చెడిపోతారని భయం. నిజానికి, కట్టడి చేయాలనుకున్న ప్రతిసారీ వాళ్లకు మరింత ఆసక్తి పెరుగుతుంది. మనం ఒక మార్గం మూసేస్తే, వాళ్లు ఇంకో మార్గంలో ప్రయత్నిస్తారు. అది సహజ కుతూహలం. పిల్లల్లో పదకొండు, పన్నెండు సంవత్సరాల వయసు నుంచే సెక్స్ గురించి తెలుసుకోవాలనే ఆసక్తి పెరిగిపోతుంది.

తల్లిదండ్రులు, టీచర్లు సరైన పద్ధతిలో లైంగిక విజ్ఞానాన్ని అందించలేకపోవడం వల్ల ఇంటర్నెట్ మీద ఆధారపడుతున్నారు. అక్కడ చూసినదాన్ని, స్వయంగా అనుభవించే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్లే యుక్తవయసు గర్భధారణలు ఎక్కువగా నమోదవుతున్నాయి. సింగపూర్, ఐర్లాండ్, నైజీరియా తదితర దేశాల్లో సెక్స్ ఎడ్యుకేషన్ చట్టబద్ధం. పిల్లలకు ఏ వయసులో ఏం చెప్పాలనే కచ్చితమైన విద్యా ప్రణాళిక ఉంటుంది. అందుకే అక్కడ అత్యాచారాలు, లైంగిక దాడుల కేసులు తక్కువగా నమోదవుతాయి. మన పిల్లలకు మనమే చెప్పకపోతే ఇంకెవరు చెప్తారు?' అని ప్రశ్నిస్తున్నారు అంజు కిష్.

**ఎవరీమె?**

అంజు కిష్ న్యాయశాస్త్రం, మాస్ కమ్యూనికేషన్‌లో పట్టా అందుకున్నారు. నాగ్‌పూర్‌లో జర్నలిస్టుగా కెరీర్ ప్రారంభించారు. తర్వాత ఓ సంస్థలో కాపీ రైటర్‌గా పనిచేశారు. చైల్డ్ ఫ్రెండ్లీ బుక్స్ రాశారు. లైంగికతపై పుస్తకాలు అందుబాటులోకి తెచ్చారు. సెక్స్ ఎడ్యుకేటర్‌గా సర్టిఫికెట్ పొందిన తర్వాత, సొంతంగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. 'పిల్లలను పెంచడం అంటే వాళ్లు అడిగిందంతా ఇవ్వడం కాదు. పెద్ద స్కూల్‌లో చదివించడం అసలే కాదు. కొన్ని విలువలు నేర్పాలి. లైంగిక విద్యలాంటి విషయాలు అర్థమయ్యేలా చెప్పాలి. సాంకేతికత దూసుకుపోతున్న ఈ రోజుల్లో కూడా లైంగిక విద్య గురించి మాట్లాడేందుకు వెనుకా ముందూ ఆలోచిస్తున్నారు. మాట్లాడితేనే కదా.. వాళ్లకు విషయం తెలిసేది, మార్పు మొదలయ్యేది. రహస్యంగా ఉంచాలనుకునే విషయాలను తెలుసుకునేందుకే పిల్లలు ఎక్కువ ఆసక్తి చూపిస్తారు. అందుకే.. మనమే చొరవ తీసుకొని విడమరిచి చెప్పాలి..' అంటున్నప్పుడు అంజు గొంతులో బాధ్యతతో కూడిన ధర్మాగ్రహం.. మార్పు మన నుంచే మొదలుకావాలనే బలమైన సంకల్పం.



# చదువుల తల్లి.. కలైసెల్వి

కీలక పరిశోధన సంస్థల అత్యున్నత విభాగం.. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చి (సీఎస్ఐఆర్) తొలి మహిళా డైరెక్టర్ జనరల్ నల్లతంబి కలైసెల్వి వ్యక్తిత్వం నిరుపమానం. ఆమె ప్రతిభ కలిగిన ఎలక్ట్రో కెమికల్ సైంటిస్ట్ కూడా. లిథియం-అయాన్ బ్యాటరీల జీవితకాలాన్ని పెంచే మార్గాన్ని కనిపెట్టి పారిశ్రామిక రంగానికి కొత్త ఉత్సాహం ఇచ్చారు. స్వరాష్ట్రం తమిళనాడులో చవకైన టాయిలెట్ల నిర్మాణానికి ఓ నమూనా అందించారు. కలైసెల్వి ప్రాథమిక విద్యాభ్యాసమంతా తమిళ మాధ్యమంలోనే సాగింది. మాతృభాషలో చదువుకోవడం వల్లే తనలో జిజ్ఞాస పెరిగిందని అంటారు. కలైసెల్వి తండ్రి ఉపాధ్యాయుడు. 'అచ్చంగా అబ్బాయిలానే పెంచారు నన్ను. దాంతో మగపిల్లలతో కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్ ఆడేదాన్ని' అని నవ్వుతూ చెబుతారు. కలైసెల్వి మంచి వక్త కూడా. కాలేజీ రోజుల్లో అనేక వక్తృత్వ పోటీల్లో పాల్గొన్నారు. ఉద్యోగంలో చేరాక కూడా ఆకాశవాణిలో సైన్స్ మీద ఉపన్యాసాలు ఇచ్చారు. 'ఏమాటకామాటే చెప్పుకోవాలి. ఇప్పటికీ పిల్లలకు పాఠాలు చెప్పడం అంటేనే ఇష్టం' అంటారామె.

## వైన్ ఫేషియల్, వైన్ థెరపీతో గ్లోయింగ్ స్కిన్ మీ సొంతం? వైన్ ఫేషియల్, థెరపీ ఎలా చేయాలో తెలుసా?



ఫేషియల్ అనేది డెడ్ స్కిన్ సెల్స్ ను తొలగించి, ముఖం తాజాగా మరియు మెరుస్తూ ఉండేలా చేస్తుంది. కాబట్టి నెలకు రెండుసార్లు అంటే ప్రతి 15రోజులకొకసారి ఖచ్చితంగా ఫేషియల్ చేయించుకోవడం చాలా మంది మహిళలకు నిత్యకృత్యంగా మారింది. గోల్డెన్ ఫేషియల్ తో పాటు ఫ్రూట్ ఫేషియల్, మడ్ ఫేషియల్, ముత్యపు (సిల్వర్) ఫేషియల్, ఆయిన్ ఫేషియల్ ఇప్పుడు మహిళలకు అందాన్ని మెరుగుపరచుకునే వాటిలో ఇవి నంబర్ వన్ గా ఉన్నాయి. కాస్మోటాలజిస్ట్ ఆర్. ప్రియా స్త్రీలు తమ అందాన్ని మెరుగుపరుచుకోవడంలో స్పా మరియు థెరపీ వంటి బ్యూటీ ట్రీట్‌మెంట్‌ల గురించి ప్రాథమిక సమాచారాన్ని అందించారు. మనం రెగ్యులర్ గా తినే పండ్లలో ద్రాక్ష పండ్లు ఒకటి. ద్రాక్ష గింజలు, ఆకు, ద్రాక్షపండులోని గుజ్జు ఇవన్నీ చర్మం ఆరోగ్యానికి బాగా సహాయపడుతాయి. ద్రాక్షలో విటమిన్ ఎ, సి మరియు డి పుష్కలంగా ఉన్నాయి. ఇందులో అమినో యాసిడ్ మరియు మినరల్స్ పుష్కలంగా ఉండటం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఆరోగ్యానికి మాత్రమే ఉపయోగపడే ద్రాక్ష ఇప్పుడు అందాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

వైన్ అందించే చర్మ సౌందర్య రహాస్యలను పనీర్ ద్రాక్ష అని పిలువబడే నల్ల ద్రాక్ష నిజంగా ఆరోగ్యకరమైనది. ద్రాక్షతో తయారు చేసిన ఎరుపు, గులాబీ మరియు తెలుపు వైన్లను సౌందర్య చికిత్స కోసం ఉపయోగిస్తారు. ఈ వైన్లలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలోని సాగే ఫైబర్‌లను పునరుద్ధరించి చర్మం ముడతలను తగ్గిస్తాయి. ఈ విధంగా మీరు వృద్ధాప్య రూపాన్ని అందంగా నివారించవచ్చు. ఇలా వైన్ అందించే మరిన్ని చర్మ సౌందర్య రహాస్యలను గురించి ఈ కథనంలో తెలుసుకుందాం..

27నుండి బుధాదిత్య యోగంతో ఈ రాశులకి బంపర్ ఆఫర్ డబ్బేడబ్బు.. వైన్ ఫేషియల్ – ఎండ వల్ల ముఖం పాలిపోతుంది. తమ చర్మం అసలు రంగు వెలిసిపోయిందని, చర్మం డల్ గా కనిపిస్తోందని ఫిర్యాదు చేసే వారికి వైన్ ఫేషియల్ ఒక గొప్ప ఎంపిక. ఈ ఫేషియల్‌లో, ముఖాన్ని శుభ్రపరచడం, టోన్ చేయడం, స్క్రబ్ చేయడం మరియు సాధారణ ఫేషియల్ లాగా మసాజ్ చేయడం జరుగుతుంది. ఇతర ఫేషియల్స్ కంటే వైన్ ఫేషియల్ ఎక్కువ రంగును మరియు తక్షణ అందాన్ని ఇస్తుంది.

రుచిలో కాస్త చేదుగా ఉన్నప్పటికీ, ఈ చక్కెర బాదం మధుమేహం-కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది వైన్ థెరపీ వైన్‌తో మొత్తం శరీర చికిత్సను వైన్ థెరపీ అంటారు, ఇది శరీరాన్ని పునరుజ్జీవింపజేయడానికి మరియు కాంతివంతం చేయడానికి మరియు శరీరంలోని ముడతలను వదిలించుకోవడానికి. వృద్ధాప్యం వల్ల చర్మంలో ముడతలు వస్తాయి. దీనితో బాధపడేవారు వైన్ థెరపీ వల్ల ప్రయోజనం పొందవచ్చు.

ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఉల్లిపాయ రసం తాగండి, డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది! చర్మసౌందర్యానికి వైన్ ను ఎలా ఉపయోగించాలి? నల్ల ద్రాక్ష గింజ మరియు చర్మాన్ని మెత్తగా చేసి శరీరమంతా పూయాలి. ఇది స్క్రబ్బర్ లాగా పని చేయడం వల్ల శరీరంపై రుద్దితే మృతకణాలు, మురికి తొలగిపోయి చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంలో మూసుకుపోయిన రంధ్రాలు తెరుచుకుంటాయి. దీని తర్వాత 10 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయాలి. దీని తర్వాత వైన్ కలిపిన జెల్లు లేదా క్రీములను శరీరమంతా అప్లై చేయాలి.

చివరగా, వైన్ సీరంను వర్తించండి. దీంతో చర్మ రంధ్రాలు మూసుకుపోతాయి. ఇది శరీరానికి యవ్వన రూపాన్ని మరియు మెరుపును ఇస్తుంది. వైన్ స్పా- ఒక పెద్ద కుండలో 3 కిలోల నల్ల ద్రాక్షను వేసి, 10 లీటర్ల నీరు వేసి, ద్రాక్షను మెత్తగా మెత్తగా చేయాలి. వైన్ స్పా అంటే ఆ నీటిలో మూడు పావుగంట సేపు పడుకుని విశ్రాంతి తీసుకోవడమే. దీంతో చర్మంలోని మృతకణాలు తొలగిపోతాయి. తాజా మరియు యవ్వన రూపాన్ని ఇస్తుంది. దీనికి రుసుము 2500 నుండి 3500 రూపాయల వరకు ఉంటుంది. ఇది వారి చర్మాన్ని బట్టి మారుతుంది.

వైన్ ఉపయోగించి బ్యూటీ ట్రీట్ మెంట్స్ తీసుకునేటప్పుడు గుర్తుంచుకోవల్సిన విషయాలను పొడి చర్మం ఉన్నవారు స్వీట్ వైన్ వాడాలి. వైట్ వైన్ వద్దు. సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు రెడ్ వైన్ వాడటం మంచిది. ఇది చర్మ రంధ్రాలలోకి వెళ్లి మొటిమలు మరియు వీనల్ ట్యూమర్‌లను నివారిస్తుంది. డ్రై వైన్ సాధారణ చర్మం కోసం ఉపయోగించవచ్చు. ఇందులోని టార్టారిక్ యాసిడ్ మరియు మాలిక్ యాసిడ్ చర్మంలోని జిడ్డును నిలుపుకుని అదనపు అందాన్ని అందిస్తాయి. జిడ్డు చర్మం ఉన్నవారు వారికి అదనపు మెరుపును అందించడానికి రెడ్ వైన్‌తో సమానమైన పెరుగును ఉపయోగించవచ్చు.





RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
బుధవారం 18 జూన్ 2025

## ఎడిటోరియల్

# నేల ఎడారీకరణ అంచున సాగు భూములు!

నిస్సార భూమికి తిరిగి జీవం పోసే శక్తి మనకు ఉంది. నేలల్ని పునరుద్ధరిస్తే పలు నూతన అవకాశాలు సృష్టించబడతాయి. నేడు అలాంటి అవకాశాలకు ద్వారాలు తెరవాల్సిన సమయం ఆసన్నం అయ్యింది. ఆరోగ్యకర పర్యావరణం మీదనే 50 శాతం ప్రపంచ జిడిపీ ఆధారపడి ఉంటుంది. నేడు ప్రతి ఏట ఈజిప్ట్ దేశమంత భూభాగం క్షీణించిపోతున్నది. దీని వల్ల జీవవైవిధ్యానికి నష్టం వాటిల్లడం, కరువులు పెరగడం, ధరలు పెరగడం, అస్థిరత రాజ్యమేలడం, పౌర సమాజం వలసల స్థానభ్రంశం చెందడం జరుగుతుంది. భూమిని పునరుద్ధరిస్తే ఉత్పాదకత పెరగడం, ఆహార భద్రత సాధించడం, నీటి చక్రాలు బలపడడం, గ్రామీణులకు జీవనోపాధులు పెరగడం జరుగుతుంది. భూక్షీణత, కరువులు అనేవి అవిభాజ్యమైన అనర్థాలు. వీటి వల్ల ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతుంది, ఆహార ఉత్పత్తులు తగ్గుతాయి, జీవన నాణ్యతకు కోతపడుతుంది, నీటి లభ్యతకు గండి పడుతుంది.

నేల క్షీణత, ఎడారీకరణ అనర్థాలను అడ్డుకోవడం, పునరుద్ధరించడం లాంటి అంశాలను చర్చించడానికి ప్రతి ఏట 17 జూన్ రోజున ప్రపంచ ఎడారీకరణ, కరువు వ్యతిరేక దినం పాటించాలని 1994లో ఐరాస తీర్మానించడం, 1995 నుంచి పాటించడం జరుగుతున్నది. 2025 ప్రపంచ ఎడారీకరణ, కరువు వ్యతిరేక దినం ఇతివృత్తంగా భూమిని పునరుద్ధరించడం : అవకాశాల తిరిగి పొందడం అనబడే అంశాన్ని తీసుకొని కొలంబియాలో సమావేశం నిర్వహిస్తున్నారు. ప్రకృతికి పునాది సారవంతమైన నేల. ఇలాంటి ఆరోగ్యకర భూములను మానవ, ప్రకృతి ప్రమేయాలతో నిస్సారం, నిర్వీర్యం చేయడం జరుగుతోంది. ఇలాంటి నేల క్షీణత మరికొంత కాలం కొనసాగితే శాశ్వతంగా పనికి రాని ఎడారులుగా మారి పోతాయని గమనించాలి. నేల ఎడారీకరణను అడ్డుకోని యెడల రాబోయే 25 ఏండ్లలో 12 శాతం ఆహార ఉత్పత్తులు పడిపోయి 30 శాతం వరకు సరుకుల ధరలు పెరుగుతాయి. ఆహార అభద్రత ఉచ్చులో చిక్కుకున్న భారతంలో వ్యవసాయ ఉత్పత్తులను గణనీయంగా పెంచడానికి 1960ల్లో నార్మన్ బోర్లాంగ్ నాయకత్వంలో హరిత విప్లవం రావడం. సాగు దిగుబడులు పెరగడం, ఆహార భద్రత సాధించడం జరిగినప్పటికీ ఒకే రకమైన వరి, గోధుమ పంటలను దశాబ్దాలుగా పండించడం కారణంగా సారవంతమైన నేలల నాణ్యత క్షీణించడం, ఎడారీకరణ అంచున నిలబడడం జరిగింది. ఇప్పటికే రాజస్థాన్, పంజాబ్, యూపీ, బీహార్, హర్యానా లాంటి రాష్ట్రాల్లో దాదాపు 5 మిలిమన్ హెక్టార్ల వ్యవసాయ నేలలు ఎడారీకరణ అంచున చేరాయి. అవగాహన లేమి, అశాస్త్రీయ సాగు పద్ధతులతో సారవంతమైన నేలలు నిస్సారమై ఎడారి భూములుగా మారడాన్ని నేల ఎడారీకరణ అంటారు. ఎడారీరకణతో కరువుకు విడదీయరాని సంబంధం ఉంటుంది. అడవుల నరికివేత, పశుగ్రాస అధిక వినియోగం, పోడు వ్యవసాయం, రోడ్ల నిర్మాణం, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ, ఒకే రకమైన పంటల్ని ఏండ్ల తరబడి వేయడం లాంటివి కూడా నేల ఎడారీకరణను వేగవంతం చేస్తాయి.

నేల ఎడారీకరణ సంక్షోభంతో 3 బిలిమన్ల మానవాళి పేదరికంలోకి నెట్టబడడం, ఒక బిలియన్ ప్రజలు ఆకలి చావుల అంచున నిలబడడం జరుగుతున్నది. వ్యవసాయ నేలలకు సారం అందించని యె డల క్రమంగా శుష్క భూములుగా మారుతూదిగుబడులు తగ్గుతూ, కోసుకోలేని ఎడారులుగా మారతాయి. అతిగా కృత్రిమ ఎరువులు వాడడం, విచక్షణారహితంగా రసాయనాలు వాడడం, అధిక నీటిని వినియోగించడం, అతిగా పురుగు మందులు వాడడం, అశాస్త్రీయ సాగు పద్ధతులు లాంటి అంశాల వల్ల తాత్కాలికంగా దిగుబడులు పెరిగినా, క్రమంగా నేలలు నిస్సారమై ఎడారులను తలపిస్తాయి.

# విమానయానం గాలిలో దీపం






ఈ ఏడాది కేదార్‌నాథ్ యాత్ర సీజన్‌లో వరసగా చోటు చేసుకొంటున్న హెలికాప్టర్ ప్రమాదాలు ప్రయాణికుల భద్రతపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. ఆదివారం కేదార్‌నాథ్‌నుంచి గౌరీకుండ్‌కు వస్తున్న హెలికాప్టర్ గుప్తకాశి వద్ద కూలిపోవడంతో పైలట్, రెండేళ్ల చిన్నారి సహా హెలికాప్టర్‌లోని మొత్తం ఏడుగురూ చనిపోయారు. చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైన నెలన్నర రోజుల్లోనే ఇది అయిదో హెలికాప్టర్ ప్రమాదం కావడం గమనార్హం. ఇంతకు ముందు కూడా గత మే 8న ఉత్తర కాశీలో గంగోత్రికి యాత్రికులను తీసుకు వెళ్తున్న హెలికాప్టర్ లోయలో పడిపోవడంతో ఆరుగురు ప్రయాణికులు చనిపోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మరో మూడు హెలికాప్టర్ ప్రమాదాలు సంభవించినప్పటికీ అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదు. అయితే నెలన్నర వ్యవధిలోనే ఇన్ని హెలికాప్టర్ ప్రమాదాలు ఎందుకు జరిగాయి? దీనికి కారణాలేమిటి? అన్న ప్రశ్నలు ప్రతిఒక్కరిలో తలెత్తుతున్నాయి.

ఆదివారం జరిగిన ప్రమాదానికి వాతావరణం హటాత్తుగా ప్రతికూలంగా మారడమే కారణమని తెలుస్తోంది. పైలట్ దట్టమైన పొగమంచు మధ్యలోకి వెళ్లి ఉండవచ్చని, ఎదురుగా ఏముందో కూడా కనిపించని స్థితిలో హెలికాప్టర్ కొండను ఢీకొని కూలిపోయి ఉంటుందని నిపుణులు అంటున్నారు. అయితే ప్రమాదం జరిగిన తీరు గమనిస్తే నిర్వాహకుల నిర్లక్షం కూడా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఈ ప్రమాదం తెల్లవారు జామున 5.17 గంటల సమయంలో జరిగింది. వాస్తవానికి కేదార్‌నాథ్‌లో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఉదయం 6 గంటలతర్వాతినుంచి సాయంత్రం వరకు మాత్రమే హెలికాప్టర్ సేవలకు అనుమతి ఉంది. దీనికి భిన్నంగా ఆర్యన్ ఏవియేషన్ లిమిటెడ్‌కు చెందిన హెలికాప్టర్ తెల్లవారుజామునే బయలుదేరడాన్ని గమనిస్తే నిర్వాహకుల నిర్లక్షం ఎంత ఉందో అర్థం అవుతుంది. కేదార్‌నాథ్ ఆలయం (%ఖవఝతీఅఖ్ష్త్ర ుఎవఎజూశ్రీవ%) హిమాలయ పర్వతాల మధ్య ఉంది. ఇక్కడ వాతావరణం క్షణాల్లో మారిపోతూ ఉంటుంది. పైగా అంతా నిటారయిన కొండలు, లోయలతో కూడిన దట్టమైన అటవీ ప్రాంతం. అలాంటప్పుడు భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఉత్తరాఖండ్ ప్రభుత్వం హెలికాప్టర్ సేవలకు అనుమతించింది కానీ భద్రత విషయాలను పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించదు. కంట్రోల్ టవర్స్ కానీ, వాతావరణానికి సంబంధించి ముందస్తు సమాచారాన్ని అందించే ఏర్పాట్లు కానీ లేకపోవడంతో హెలికాప్టర్ ఆపరేటర్లు తమ ఇష్టానుసారం హెలికాప్టర్ సర్వీసులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదాయానికి ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రయాణికుల భద్రతను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. హెలికాప్టర్ ప్రమాదం తర్వాత ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి చేసిన ప్రకటన సైతం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది.

అత్యవసర సమావేశం నిర్వహించాక రెండు రోజులు పాటు కేదార్‌నాథ్‌కు హెలికాప్టర్ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో హెలికాప్టర్ సేవలకోసం కఠినమైన నిబంధనావళిని (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్)ను రూపొందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అంతేకాకుండా డిజిసిఎ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కూడా ఏవియేషన్ కంపెనీలను ఆదేశించారు. హెలికాప్టర్ సర్వీసులను క్రమబద్ధీకరించడంతో పాటుగా ఒక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు సిఎం ప్రకటించారు. ఇదంతా బాగానే ఉంది కానీ చార్‌ధామ్ యాత్రకోసం చాలా ఏళ్ల క్రితమే హెలికాప్టర్ సర్వీసులను ప్రారంభించిన రాష్ట్రప్రభుత్వం ఇంతకాలంగా ఈ అంశాలపై ఎందుకు దృష్టిపెట్టలేదనే ప్రశ్న ఎవరికైనా వస్తుంది. 2010లో హెలికాప్టర్ సర్వీసులు ప్రారంభమయ్యాయి కానీ ఇప్పటివరకు భద్రత విషయాన్ని పెద్దగా ఎవరూ పట్టించుకున్నట్లు కనిపించదు. వాస్తవానికి కేదార్‌నాథ్ యాత్ర అత్యంత శ్రమతో కూడుకున్నది. గతంలో దుర్గమమైన పర్వత మార్గలో కాలినడకన, వృద్ధులు, పిల్లలు లాంటి వారయితే గుర్రాల మీద ఆలయానికి చేరుకునే వారు. అయితే హెలికాప్టర్ సర్వీసును ప్రవేశపెట్టిన తర్వాత రోజు రోజుకు దానికి ఆదరణ పెరుగుతూ వచ్చింది. ప్రభుత్వ ఏజన్సీ ఐఆర్‌సిటిసితో పాటుగా పలు ప్రైవేటు ఏవియేషన్ కంపెనీలు హెలికాప్టర్ బుకింగ్‌తో పాటు సర్వీసులను కొనసాగిస్తున్నాయి. యాత్రికులు సైతం ఈ సర్వీసులకే ఎక్కువ మొగ్గు చూపుతుండడంతో ఏవియేషన్ కంపెనీల మధ్య అనారోగ్యకరమైన పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. ఫలితంగా ఏటా ప్రమాదాల సంఖ్య పెరిగిపోతోంది. ముఖ్యంగా ఈ ఏడాది కేవలం 40 రోజుల్లోనే అయిదు ప్రమాదాలు సంభవించడం ఆందోళన కలిగిస్తోంది. అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో దాదాపు 280 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన ఇంకా కళ్ల ముందు మెదులుతున్న నేపథ్యంలో ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదాలు మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. దట్టమైన మంచు కారణంగా చార్‌ధామ్ యాత్రలో భాగమైన నాలుగు ఆలయాలను ఏడాదిలో ఆరు నెలల పాటు మూసి ఉంచుతారనే విషయం అందరికీ తెలిసిందే. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి పర్యాటకం ప్రధాన ఆదాయ వనరు కావడంతో ఈ యాత్ర కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తూ ఉంటుంది. దీంతో భక్తుల సంఖ్య కూడా ఇటీవలి కాలంలో బాగా పెరిగింది. అదే ఇప్పుడు సమస్యలకు కారణమవుతోంది. ఆదాయంపై దృష్టిపెట్టిన ప్రభుత్వం అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపైన కూడా శ్రద్ధ చూపించాల్సి ఉంటుంది. వరస ప్రమాదాల తర్వాతనైనా రాష్ట్రప్రభుత్వం ఈ దిశగా దృష్టి సారించడం మంచి పరిణామమే. హెలికాప్టర్ సేవలపై నిఘాతో పాటుగా వాటి క్రమబద్ధీకరణ, వాతావరణంపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేయడంలాంటి చర్యలు తీసుకోవడం వల్ల ప్రమాదాలను చాలావరకు నివారించవచ్చు. ఎంతో శ్రమకు ఓర్చి చార్‌ధామ్ యాత్రకు వచ్చే భక్తులు క్షేమంగా, యాత్ర ముగించుకుని స్వస్థలాలకు చేరుకునేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.

# విషాదం మధ్య కొసమెరుపు ఐక్యత

%భద్రతా సమస్యలు, సాంకేతిక వైఫల్యాలను మించి ఏ విషయాన్ని అయినా తేలిగ్గా తీసుకునే మనస్తత్వాలు, ఆలోచనాధోరణులు పెరిగి పోయాయి. 'చెల్తాహై' అనే నిర్లక్ష్య ధోరణి చాలా విషయాలను ఏదో విధంగా మారుస్తుందని సామాజిక శాస్త్రవేత్త దీపాంకర్ గుప్తా అన్నారు. ఈ ధోరణి విమానయాన సంస్థలకూ వ్యాపించింది. మనదేశంలో విమానసంస్థలు కాలం చెల్లిన విమానాలను నడుపుతాయి. పైలెట్లు చాలా తీవ్రమైన షెడ్యూల్ ఎదుర్కొంటారు. ఇక విమానాశ్రయాలలో పాతకాలం నాటి మౌలిక సదుపాయాల మధ్యే పెరుగుతున్న ట్రాఫిక్ ను నిర్వహిస్తున్నారు. డిజిసిఏ సిబ్బంది సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 153 విమానాశ్రయాలు, 1500 విమానాలను కేవలం 1,200 మంది ఉద్యోగులే పర్యవేక్షిస్తున్నారు. ఫలితంగా సమస్యలు తీవ్ర మవుతున్నాయి. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ 2023 ఆడిట్‌లో భారతదేశంలో భద్రతా పర్యవేక్షణ ప్రమాణాలు ప్రపంచ సగటు కంటే తక్కువగా ఉన్నట్లు పేర్కొంది. శిక్షణ, పర్యవేక్షణ, నిర్వహణలో ఉన్న లోపాలు, అంతరాలను ఆడిట్ వివరించింది. 2022లో ఎయిర్ ఇండియా ప్రైవేటీకరణ (%ూఅతీ ×అఎఝ జూతీఅజ్ఞఅఓ్ఘఅశీఅ%) జరిగింది. ఆ తర్వాత విమానాలు, భద్రతా ప్రొటోకాల్ ను ఆధునీకరించడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఎయిర్ లైన్స్ నిర్వహణ కంటే, షెడ్యూల్ లకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందని మాజీ ఉద్యోగులు అంటున్నారు. సోషల్ మీడియా వేదిక ఎక్స్ లోని పోస్ట్ లలో ఇది ప్రతిధ్వనిస్తోంది. ఎయిర్ ఇండియా ఖర్చు తగ్గింపు వైఖరితో విపత్తు పొంచి ఉందని ఫ్లై సేఫ్ ఇండియా అన్న నెట్ వర్క్ పేర్కొంది. ప్రమాదానికి గురైన ఏఐ171 విమానంలోని 12 మంది సిబ్బందిలో 20 ఏళ్ల నగంథోయ్ శర్మ, 26 ఏళ్ల లామ్నుంథెమ్ సింగ్సన్ ఉన్నారు. మణిపూర్ యువత ఆకాంక్షలను ప్రతిబింబించే ఆ ఇద్దరూ విమాన సహాయకులుగా ఉన్నారు. మణిపూర్ లోని తౌబాల్ కు చెందిన మైటీ నగంథోయ్, ఇంఫాల్ లోని డిఎం కాలేజ్ ఆఫ్ కామర్స్ లో జరిగిన క్యాంపస్ రిక్రూట్ మెంట్ డ్రైవ్ తర్వాత 2023 ఏప్రిల్ లో ఎయిర్ ఇండియాలో చేరారు. ప్రపంచాన్ని అన్వేషించాలనే నగంథోయ్ ఉత్సాహాన్ని ఆమె సోదరి గీతాంజలి గుర్తుచేసుకుంది. ఆమె మొదటి ప్రయత్నంలోనే క్యాబిన్ క్రూ కోసం జరిగిన ఇంటర్వ్యూలో ఉత్తీర్ణత సాధించడంతో తర్వాత ఆమె ఈ కల ఆవిష్కృతమైంది. జూన్ 15న తిరిగి వస్తానని తన సోదరి చివర్లో చెప్పిందని గీతాంజలి గద్గద స్వరంతో ఉంది. అలాంటి సమయంలోనే మేం ప్రమాదం గురించి విని చలించిపోయామని పేర్కొంది. థాడౌ కమ్యూనిటీకి చెందిన కుకి–జో జాతికి చెందిన లామ్నుంథెమ్ 2024లో ఎయిర్ ఇండియాలో చేరారు. 2023 మేలో మణిపూర్ లో చెలరేగిన జాతుల హింసాకాండ కారణంగా అమె కుటుంబం ఇంఫాల్ లోని ఓల్డ్ లంబులేన్ నుంచి కాంగ్ పోక్పికి పారిపోయి అక్కడ అద్దె ఇంట్లో ఉంటూ వచ్చింది. ఆమె తల్లి వితంతువు, ముగ్గురు సోదరులు (వీరిలో ఒకరు దీర్ఘకాలిక అనారోగ్యంతో పోరాడుతున్నారు) వీరికి ఏకైక జీవనాధారం.. లామ్నుంథెమ్ సంపాదనే. లామ్నుంథెమ్ జూన్ 11న చివరిసారిగా తన తల్లితో మాట్లాడిందని, లండన్ నుంచి వచ్చిన తర్వాత మళ్లీ ఫోన్ చేస్తానని హామీ ఇచ్చిందని, ఆ కాల్ ఇప్పటికీ రాలేదు. ఇక రాదు అని ఆమె బంధువు లున్కి ఫ్లైన్ తెలిపారు. మణిపూర్‌లో 2023 మేలో చెలరేగిన జాతుల ఘర్షణ 250 మందిని బలితీసుకుంది. దాదాపు 60వేల మంది నిరాశ్రయులయ్యారు. మైటీ, కుకీ–జో కమ్యూనిటీల మధ్య తీవ్ర అంతరాలను పెంచింది. దీంతో రాష్ట్రంలో తీవ్ర ఉద్రిక్తతలు హెచ్చాయి. అయినప్పటికీ ఆకాశమార్గంలో కలిసి పని చేసిన నగంథోయ్, లామ్నుంథెమ్ లను కోల్పోవడం అరుదైన ఐక్యతను తాకినట్లయింది. జాతి ఉద్రిక్తతలతో మణిపూర్ రగిలిపోయినప్పుడు పరస్పరం జాతిపరమైన పగలను విస్మరించడం కష్టం. అయినా వారు ఆకాశంలో కలిసి పనిచేశారు అని మైటీఖంబా అనే సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు. ఎక్స్ లోనూ రాష్ట్రవ్యాప్తంగా ఓ అరుదైన భావన వ్యక్తమవడం ఓ కొసమెరుపు. అహ్మదాబాద్ ప్రమాదంపై జవాబుదారీ ఉండాలని,



దర్యాప్తు పారదర్శకంగా ఉండాలని బాధితుల కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. విమానాన్ని కచ్చితంగా ఎందుకు తనిఖీ చేయలేదని నగంథోయ్ తండ్రి కంగ్బైలతం టోబా సింగ్ ప్రశ్నించారు. తన కూతురు ఇంటికి రావలసిఉండేదని ఆయన కన్నీటితో అన్నారు. నగంథోయ్, లామ్నుంథెమ్ ల అకాల మరణం మణిపూర్ ను దుఖ సముద్రంలో ముంచింది. వారి మరణాలు వైమానిక సంస్థలో వ్యవస్థాగత వైఫల్యాలను ఎత్తిచూపుతున్నాయి. వారి మృతదేహాల కోసం అటు అహ్మదాబాద్ లోనూ, ఇటు ఇంఫాల్ లోనూ జనం ఎదురుచూపులు, విస్తృత ఉద్యమంలో కలిసిపోయాయి. విమానయాన నిపుణులు, సామాన్యులు కూడా డిజిసిఏ స్వతంత్రంగా నిర్దిష్టమైన భద్రతా ప్రొటోకాల్ ను కఠినంగా అమలు చేయాలని, విమానాశ్రయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెట్టుబడులు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రమాదం భారతదేశానికి చివరి మేలు కొలుపు కావాలని కెప్టెన్ రంగనాథన్ అన్నారు. మనం ఇక ఎంతమాత్రం యువతను బలిపెట్టుకుంటూ ఉండలేము అన్నారాయన. మణిపూర్ లో ఇద్దరు కుమార్తెలను కోల్పోవడం జాతి విభజనను అధిగమించి, ఐక్యతా పరమైన దృష్టి కోణాన్ని ఆవిష్కరించింది. తౌబాల్ లో నగంథోయ్ కుటుంబం ఇప్పటికీ ఆశతో ఆమె ఫోన్ కు డయల్ చేస్తోంది కాంగ్ పోక్పీలో లామ్నుంథెమ్ తల్లి వారి ఆత్మలకు శాంతి ప్రసాదించాలని ప్రార్థిస్తోంది. భారతదేశ విమానయాన సంక్షోభంలో సాగే వారి కథ భద్రత అనేది లగ్జరీ కాదు. అవసరం అనే విషయాన్ని స్పష్టీకరిస్తోంది. అహ్మదాబాద్ లో 270 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల దేశవ్యాప్తంగా సంతాపం వ్యక్తమవుతుండగా, ఈ విషాదం తర్వాత నైనా భారతదేశం భద్రతకు పెద్దపీట వేస్తుందా. లేక నిర్లక్ష్యం పునరావృతం అవుతుందా అన్న ప్రశ్న తలెత్తుతోంది. తౌబాల్‌లో నగంథోయ్ కుటుంబం ఆశలు అడుగంటిపోతున్నాయి. ఆమె ఫోన్ కు డయల్ చేస్తూనే ఉన్నారు. ఆ ఫోన్ ఇప్పటికీ రింగ్ అవుతోంది. కానీ సమాధానం రావడం లేదు. ఇక కాంగ్ పోక్పీలో లామ్నుంథెమ్ బంధువులు ఆమె కుటుంబాన్ని ఓదార్చేందుకు గుమికూడారు. ఇరుగూ పొరుగూ వారి కష్టంలో తోడుగా నిలుస్తున్నారు. మణిపూర్ నుంచి వెలువడుతున్న సోషల్ మీడియా పోస్ట్ లు హృదయవిదారకమైన ఐక్యతను ప్రతిబింబిస్తున్నాయి. వివాదంతో విడిపోయిన రెండు మణిపూర్ కుటుంబాలు ఇప్పుడు దుఖంతో నిండిపోయాయి. అని సీనియర్ జర్నలిస్ట్ శేఖర్ గుప్తా సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో పేర్కొన్నారు. స్క్రోల్ ఇన్సైటెడ్ సోషల్ మీడియా పోస్ట్ లో –విభజిత మణిపూర్ ఇద్దరు సిబ్బంది మరణంతో విషాదంలో ఐక్యమైంది –ఒక కుకి, ఒక మెటిటీ. అని పేర్కొంది. అహ్మదాబాద్ లో జరిగిన ప్రమాదం భారతీయ విమానయాన భద్రతపై మరోసారి క్షణ్ణంగా పరిశీలించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది. 1988లో అహ్మదాబాద్ లో జరిగిన ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానం ఐసి- 113 ప్రమాదంలో 130 మంది మరణించారు. 2010లో మంగళూరులో జరిగిన ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ ప్రమాదంలో 158 మంది మరణించారు.

ఈ ప్రమాదాలు తరచు మానవ తప్పిదాలో, అననుకూల వాతావరణమో, సాంకేతిక సమస్యలతో జరిగిన విషాదాల చరిత్రను తేటతెల్లం చేస్తున్నాయి. ఎయిర్ ఇండియా బోయింగ్ 787 విమానాలపై భద్రతా పరమైన తనిఖీలు చేయాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఆదేశించింది. డ్రీమ్ లైనర్‌లో తయారీలో షాట్ కట్‌ల గురించి విజిల్ –బ్రోవర్ వాదనల తర్వాత బోయింగ్ సంస్థ కొత్త ఒత్తిడిని ఎదుర్కొంటోంది. అయినా బోయింగ్ విమానాలు అత్యంత సురక్షితమైనవని ఆ కంపెనీ నొక్కి చెబుతోంది. మణిపూర్‌కు సంబంధించినంతవరకూ, నగంథోయ్ , లమ్నుంథెమ్ లను కోల్పోవడం భారత విమానయాన చరిత్రలో ఓ కీలక ఘట్టం. ఉమ్మడి మానవత్వాన్ని గుర్తుచేసే హృదయ విదారక సంఘటన. వారి మరణాలు అహ్మదాబాద్‌లో కొవ్వొత్తుల వెలుగు జాగృతికి దారి తీశాయి. విభజిత మణిపూర్‌లో శాంతి కోసం పిలుపునిచ్చాయి. వారికి ఆత్మశాంతి కలగాలని, వారి ఆత్మలు కలిసి శాంతితో విశ్రాంతి తీసుకోవాలని ప్రార్థిస్తున్నట్లు రాజ్యసభ ఎంపీ పిషెంబాసనా జవోబా ప్రార్థించారు. ఈ భావనను విచ్ఛిన్నమైన స్థితిలో ఐక్యతకు చిహ్నంగా చూస్తున్నారు. విమాన ప్రమాదం కారణాలను కనిపెట్టేందుకు పరిశోధకులు, విమానం శిథిలాలను గాలిస్తుంటే, వారి కుటుంబాలను తమ ప్రియమైనవారి మృతదేహాలను అందుకునేందుకు, డిఎన్ఏ పరీక్షల ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో మణిపూర్ కు చెందిన ఇద్దరి యువతుల కథ ప్రత్యేకంగా నిలుస్తోంది. జీవితంలో వారు విభజనకు అతీతంగా ఎదిగారు. చిరునవ్వులతో ప్రయాణికులకు సేవచేశారు. మరణంలో వారు తమ కుటుంబాలను విషాద స్థితిలో ఒక క్షణమైనా ఏకం చేశారు.

# వేగం... ఓ వ్యసనం! వీడితేనే... పదిలం!!

**చేతిలో స్టీరింగ్... కాలి కింద యాక్సిలేటర్... నరాల్లోకి మైకం మత్తులా కమ్మేస్తుంది... రోడ్డుపై వాహనం వందమైళ్ల వేగంతో దూసుకెళ్తుంది... ఆ అంతులేని వేగం అదుపు తప్పినవేళ... కారు, బైక్ తలకిందులవుతుంది... దేన్నైనా బలంగా ఢీకొడుతుంది... పడుచు ప్రాయానికి నూరేళ్లు నిండుతాయి... ఒకటా.. రెండా.. ఎక్కడో ఒకచోట నిత్యం ఇలాంటి ఘోరాలు జరుగుతూనే ఉన్నాయి... అయినా కుర్రకారు వాటి నుంచి పాఠాలు నేర్వరే! ఇంతకీ వీళ్లిలా రెచ్చిపోతూ కన్నవాళ్లకు గర్భశోకం మిగల్చడానికి దారితీసే కారణాలేంటి? యువతని ప్రమాదాలవైపు డ్రైవ్ చేసే అంశాలేంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? మానసిక నిపుణులతో చర్చించాం. వారిచ్చిన సలహాలు.. అభిప్రాయాలు ఇవిగో.**

బైక్‌పై వేగంగా వెళ్తూ అదుపుతప్పి ఇద్దరు బీటెక్ కుర్రాళ్లు మృత్యువాత గుండెను మెలిపెట్టే ఇలాంటి సంఘటనలు రోజూ చూస్తున్నాం, వింటున్నాం. యువతకి థ్రిల్ కలిగించే వేగం ఎన్నో ప్రాణాల్ని కబళిస్తూనే ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రతి నాలుగు మరణాల్లో ఒకటి రోడ్డు ప్రమాదాల కారణంగానే సంభవిస్తోంది. అందులోనూ 15నుంచి 30 ఏళ్ల వయసువారే అత్యధికులవడం విషాదం. భారత్‌లో అయితే రోడ్డుప్రమాదం కారణంగా ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు చనిపోతున్నారు. అసలే కుర్రతనం... ఆపై యవ్వనాన్ని కవ్వించేలా క్షణాల్లో వంద కిమీల వేగం అందుకునే అత్యాధునిక కార్లు, బైక్‌లు. థ్రిల్, ఉత్సుకత, సాహసం పేరేదైతేనేం... దూసుకెళ్లడం షురూ. వంద కిలోమీటర్ల వేగంతో వెళ్తూ సడెన్‌గా బ్రేక్ కొట్టడం, సైడ్ పార్కింగ్ రాడ్‌ని రోడ్డుకి రాపాడిస్తూ నిప్పురవ్వలు రాజేయడం, అర్ధరాత్రి రేసింగ్‌లు... మద్యం, మత్తుపదార్థాలు తీసుకొని రోడ్డెక్కడాలు. వీటిలో అంతులేని ఆనందం వెతుక్కోవాలని చూస్తున్నారే తప్ప క్షణం ఏమరపాటులో పరలోకం చేరతామనే ప్రమాదాన్ని గుర్తించలేకపోతున్నారు యువత.



**స్టీరింగ్ ముందు :** ద్విచక్రవాహనం ఎక్కిన, స్టీరింగ్ పట్టుకున్న ప్రతి ఒక్కరూ ప్రమాదానికి గురవుతారా? వందమైళ్ల వేగంతో దూసుకెళ్తారా? 'కానేకాదు కాదు.. ఇంపల్సివ్ నేచర్ (దుందుడుకు స్వభావం) ఉన్నవారు మాత్రమే ఈ తరహా దుస్సాహసానికి ఒడిగట్టి ప్రమాదాల బారిన పడతారు' అంటారు సైకాలజిస్టు డా.టీఎస్‌రావు. వాళ్లకు ముందూ వెనకా ఆలోచన ఉండదు. వాహనం వేగంగా నడిపితే ఒకరకమైన థ్రిల్‌కి గురవుతారు. తర్వాత పరిణామాల గురించి అస్సలు ఆలోచించరు. సహజంగా మనిషిలో ఆలోచనల మెదడు, భావోద్వేగాల మెదడు ఉంటుంది. ఫీలింగ్ బ్రెయిన్ పాళ్లు ఎక్కువగా ఉన్నవారు అత్యుత్సాహాన్ని మాత్రమే కోరుకుంటారు. దీనికితోడు మద్యం, మత్తుపదార్థాలు తీసుకుంటే మనసు, శరీరం రెండూ నియంత్రణ కోల్పోతాయి.

**ఎందుకిలా? :** 'తాగుడు, పేకాటలాగే ర్యాష్ డ్రైవింగ్ కూడా వ్యసనమే' అంటారు మరో మానసిక నిపుణురాలు గీతా చల్లా. ఈ వ్యసనానికి లోనైన వాళ్లలో భయం, భక్తి ఏమీ ఉండదు. కారు పోతే కొత్త కారు వస్తుంది. డబ్బుతో దేన్నైనా మేనేజ్ చేయొచ్చనే అతి ఆత్మవిశ్వాసం. దాంతో తాగి డ్రైవ్ చేయడం, పొద్దంతా నిద్రపోయి రాత్రుళ్లు జల్సాలు చేయడం.. స్పీడ్ డ్రైవింగ్, రేసింగ్‌లో పాల్గొనడం తప్పు కాదనే భ్రమలో ఉంటారు. ఒకవేళ ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి.. ప్రసార మాధ్యమాల్లో విపరీతమైన ప్రచారం జరిగినా వీళ్లలో చిన్నపాటి మార్పు రాదు అంటారు గీతా. వ్యక్తిగతంగా ఎలాంటి బరువు బాధ్యతలు లేకపోవడం.. కన్నవాళ్ల అతిగారాబం. ఇంకొందరు పిల్లలు నయానోభయానో తల్లిదండ్రులను ఒప్పించి కార్లు, బైక్ కొనేలా చేస్తుంటారు. డబ్బున్నవాళ్లే కాదు.. పేదవారిలో సైతం ఈ తరహా స్వభావం ఉన్న కుర్రకారు లేకపోలేదు. స్నేహితులు, సహోధ్యాయుల ప్రభావం వీరిపై బలంగా పనిచేస్తుంది. వాహనాల్ని వేగంగా నడిపిస్తేనే మజా అనుకుంటారు. స్పీడ్ డ్రైవింగ్ ఇష్టం లేకపోయినా స్నేహితుల ఒత్తిడికి తలొగ్గి వారితో జత కూడి ప్రాణాలు కోల్పోతున్నవారెందరో. 'యవ్వనంలో శారీరకంగా సంభవించే మార్పులు సైతం ఈ ధోరణికి కారణం అవుతాయి. శరీరంలోని కీలక హార్మోన్లలో ఎడ్రినలిన్ ఒకటి. దీన్నే 'ఫైట్ ఆఫ్ ఫ్లైట్ హార్మోన్' అంటారు. శరీరానికి ఉద్రేకం కలిగినపుడు ఈ హార్మోను విడుదలవుతుంది. కండరాలు బిగుసుకుంటాయి. రక్తప్రసరణ పెరుగుతుంది. శరీరం నొప్పులు నీరసం, బాధల్ని తాత్కాలికంగా విదుల్చుకుంటుంది. దీనివల్ల ఒక ప్రశాంతత, హాయి కలుగుతుంది.. ఈ హాయికి అలవాటుపడితే రాష్ డ్రైవింగ్ వ్యసనం ముదురుతుంది' అని మరో కోణం వివరిస్తారు టీఎస్ రావు.

**ఏం చేయాలి?**

ఒక ప్రమాదంలో ఒకరు చనిపోతే మొత్తం కుటుంబమే విషాదంలో మునిగిపోతుంది. పిల్లలపైనే ప్రాణాలు పెట్టుకున్న తల్లిదండ్రుల బాధైతే వర్ణనాతీతం. ఈ ప్రమాదాల్ని అరికట్టాలంటే ఏం చేయాలి? బాల్యం నుంచే పిల్లలకు డ్రైవింగ్, నిబంధనల పట్ల అవగాహన కల్పించాలి. 12 నుంచి 18 ఏళ్లు డ్రైవింగ్‌కి సరైన వయసు. తల్లిదండ్రులు, స్నేహితులు, గురువులు..వారిని ఉత్తమ చోదకులుగా తీర్చిదిద్దాలి. రవాణాశాఖ, పోలీసులు రోడ్డుభద్రతా వారోత్సవాలు, కౌన్సిలింగ్‌లు నిర్వహిస్తుంటారు. ఇలాంటివి పాఠాలుగా మార్చి తరగతి గదుల్లోనే బోధించాలి. ఎవరైనా ర్యాష్ డ్రైవింగ్ చేసినా, తాగి పట్టుబడ్డా ఇంకోసారలా చేయకుండా వారిలో పశ్చాత్తాపం కలిగేలా చేయాలి. వెబ్‌సైట్లలో, రోడ్డు కూడళ్లలో వారి ఫొటోలు పెడుతుండాలి. తప్పు చేస్తే శిక్ష వెంటనే అమలు చేయాలి. ఇంటికి చలానాలు పంపిస్తాం, తర్వాత చూస్తాం.. అంటే తప్పు చేసే వారిలో ఒకరకమైన నిర్లిప్తత, తేలికభావం వస్తుంది. సమ వయస్కులు, సినిమా తారలు.. సమాజంపై అత్యధిక ప్రభావం చూపిస్తారు. దుందుడుకు స్వభావం ఉన్నవాళ్లకు వీరితో పాఠాలు చెప్పించాలి. తాగితే రోడ్డుమీదకు రావొద్దు. రోడ్డుమీదికొచ్చినా వేగాన్ని నియంత్రించేలా కారు, బైక్ ఏర్పాట్లుండాలి. దానికన్నా ముందు వాహనం తాళంచెవి ఇచ్చేముందే కన్నవాళ్లు తమ పిల్లలు ఏం చేస్తున్నారో గమనించాలి. రాత్రి 11 నుంచి తెల్లవారు జామున 4 ప్రమాదాలు అత్యధికంగా జరిగే కాలం. అత్యవసరమైతే తప్ప ఈ సమయంలో వాహనాలు బయటికి తీయొద్దు. అతివేగం ఇష్టపడేవారు సాధ్యమైనంతగా వాటిని నడపకుండా దూరంగా ఉండాలి. స్పీడోమీటరుపై కుటుంబసభ్యుల ఫొటోలు అతికించుకోవాలి.

# గెలవడానికి... ఫెయిల్యూర్ సీవీ

డిగ్రీలు చేతికొచ్చింది మొదలు.. అర్హత, అనుభవాలతో చక్కని రెజ్యూమ్ క్రియేట్ చేసుకుంటారు. కానీ, మీరెప్పుడైనా ఫెయిల్యూర్ సీవీ (కర్క్యులమ్ వీటా) క్రియేట్ చేసుకున్నారా? 'ఏంటిది.. ఉద్యోగాల వేటలో ఉన్నప్పుడు శుభం పలకకుండా.. ఓటములతో కూడిన ఫెయిల్యూర్ సీవీ గురించి మాట్లాడతారేంటి?' అనేగా మీ సందేహం. అయితే, మీకు ఫెయిల్యూర్ సీవీ గురించి తెలియదన్నమాట. ఇప్పటికైనా తెలుసుకుని రాసేయండి. చేజిక్కించుకోవాల్సిన మరెన్నో విజయాలకు ఈ సీవీ దారి చూపిస్తుంది. ఈ ఫెయిల్యూర్ సీవీ మీ కోసం మీరు రాసుకునేది. ఒకటి రెండు పేజీల రెజ్యూమ్ మీ కెరీర్‌కి ముందు మాట అయితే.. ఫెయిల్యూర్ సీవీ మిమ్మల్ని మీరు తర్కించుకుని రాసుకునే పుస్తకం అన్నమాట.

**ఎలా క్రియేట్ చేయాలి?**

రెజ్యూమ్‌లో అర్హతలు, వర్క్ ఎక్స్‌పీరియన్స్, మీకు ఉన్న అదనపు అర్హతల గురించి చూడ చక్కగా రాస్తారు. అది చదివిన వారు మీరు రాసిన వాక్యాల మధ్యే ఆలోచించొచ్చు. కానీ, మీకు తెలుసు రెజ్యూమ్ వెనుక జర్నీ గురించి. వాటికి అక్షర రూపం ఇస్తే మీ ఫెయిల్యూర్ సీవీ రూపుదిద్దుకుంటుంది. మీకు ఇంజినీరింగ్‌లో 70 శాతమే ఎందుకు వచ్చింది? ఏడాదిగా ఉద్యోగాల వేటలో ఉన్నా ఎందుకు ఉద్యోగం సాధించలేకపోతున్నారు? ఇంటర్వ్యూల్లో అడిగే ప్రశ్నలకు ఎందుకు తడబడుతున్నారు? లోపం ఎక్కడుంది?.. లాంటి ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే మీకు ఫెయిల్యూర్ సీవీ ఉండాల్సిందే. కాస్త ఓపికతో మీ లోపాల్ని గ్రహించి రాసుకోండి. ఇతరులకు సమర్పించే పత్రం కాదు. మీకు మీరు ఇచ్చుకొనే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇది. నిజాయితీగా నిశిత పరిశీలనతో రాసుకోండి. మీ పరాజయాలు, పరిధుల్ని రాసుకుని, వాటి పక్కనే మీలోని పాజిటివ్ అంశాల్ని జోడించండి. ఎక్కడ లోపం ఉందో విశ్లేషించండి. దీంతో ఉద్యోగాల వేటలో చేసిన తప్పులే మళ్లీ చేయడానికి ఆస్కారం ఉండదు.

**ఏం నేర్చుకోవాలి?**

ఇంటర్వ్యూకి డైనమిక్‌గా రెడీ అయ్యి వెళ్లడానికి ముందే మీరెంత వరకూ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నారో తెలుసుకునేందుకు వీలుంటుంది. బలహీనతల్ని వెతికి పట్టుకునేందుకు రాసుకునే పత్రమే ఫెయిల్యూర్ సీవీ. పొందాలనుకునే ఉద్యోగం పట్ల మీరెంత నిబద్ధతతో ఉన్నారో ఇంటర్వ్యూ చేసేవారి కంటే ముందే మీకే తెలుస్తుంది. అంతేకాదు.. గతంలో మీరు చేసిన తప్పుల్ని ఒప్పుకొంటూ.. అవి పునరావృతం కాకుండా జాగ్రత్త పడొచ్చు. మీతో మీరు సెల్ఫ్‌చెక్ చేసుకోవడంతో.. గుర్తుంచుకోవాల్సిన అంశాలు మదిలో బలంగా నాటుకుంటాయి. అప్పటి వరకూ అత్యంత ఎక్కువ ఒత్తిడికి గురి చేసిన ఓటమిపై విజయం మీదవుతుంది.

**అందుకో సమాధానమే!**

ఇంటర్వ్యూల్లో మీరు సాధించిన విజయాలే కాదు. మీకు ఎదురైన ఓటముల గురించీ అడగొచ్చు. వాటిని మీరెలా స్వీకరిస్తారో తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. అలాంటప్పుడు మీ నుంచి వచ్చే సమాధానంలో మానసికంగా మీరెంత బలమైన వ్యక్తో తెలుస్తుంది. మీ కంటూ ఓ ఫెయిల్యూర్ సీవీ ఉంటే.. తడుముకోరు. సూటిగా వారి కళ్లలోకి చూస్తూ సమాధానం చెబుతారు. మీరు చేపట్టిన ప్రాజెక్టు ఎందుకు సక్సెస్ కాలేదో వివరిస్తారు. చేసిన పొరపాట్ల నుంచి మీరేం నేర్చుకున్నారో ఆత్మవిశ్వాసంతో చెబుతారు. ఎదుటివారిని నిందించడం మానేసి మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే బాగుండేదో వివరిస్తారు. దీంతో మీలోని నాయకత్వ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. అంతే.. యూ విల్ విన్.

**'రివ్యూ' రాయడమే**

ఓడిపోతున్నామంటే గెలవడానికి ప్రయత్నిస్తున్నట్టే. ఎప్పటికైనా గెలవాలంటే? ఎందుకు ఓడిపోతున్నామో తెలుసుకోవాలి. ఉదాహరణకు చదువుకి తగిన ఉద్యోగం చేయాలనేది మీ కోరిక. ఇంటర్వ్యూల్లో పదే పదే ఫెయిల్ అవుతున్నారంటే.. ఎక్కడో మీరు పసిగట్టలేని లోపం మిమ్మల్ని ఇంటర్వ్యూ గేటు దాటనివ్వడం లేదు. అప్పుడు నిత్యం మీరు ఫార్వర్డ్ చేసే రెజ్యూమ్‌తో పాటు 'సెల్ఫ్ రెజ్యూమ్' క్రియేట్ చేసుకోండి. అది మీ సినిమాకి మీరు రాసుకునే రివ్యూ అన్నమాట. నిజాయితీగా రాస్తే లోపాలు ఎక్కడున్నాయో తెలుస్తాయ్. ఒకవేళ మీ సెల్ఫ్ రెజ్యూమ్‌లో మీకు తప్పులు దొరకకుంటే.. అమ్మకో.. నాన్నకో ఫార్వర్డ్ చేయండి. లేదంటే.. మీ ప్రియ మిత్రులకు పంపండి. సూచనలు కోరండి.




# ఉడుకురక్తానికి గుండెపోటా?



యువత చాలావరకు ఎక్కువసేపు కూర్చొని ఉండే ఉద్యోగాలు చేస్తున్నది. అయితే ఎక్కువ సేపు కూర్చుని ఉండే యువతను వైద్యులు హెచ్చరిస్తున్నారు. రోజుకు 9 గంటలకు పైగా కూర్చుండే ఉద్యోగం గనుక చేస్తే తప్పనిసరిగా కొన్ని అలవాట్లు చేసుకోవాలని చెప్తున్నారు.

ఇటీవల నార్వేజియన్ స్పోర్ట్స్ స్కూల్‌కు చెందిన పరిశోధకులు ఓ అధ్యయనం నిర్వహించారు. ఇందులో కూర్చుని 9 గంటలు పనిచేసే వారికి గుండెపోటు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. వీరు కనీసం రోజుకు 30 నిమిషాలు వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. గుండెకు మేలు చేసే ఆహారాన్ని తీసుకోవాలని చెబుతున్నారు. రోజుకు తొమ్మిది గంటలు పనిచేసే 36 వేల మంది యువతపై అధ్యయనం చేశారు. వీరిలో శారీరక శ్రమ చేయని వారి గుండె పనితీరు మందగించిందని పేర్కొన్నారు. ఎక్కువ సేపు కూర్చొని ఉండేవారు కచ్చితంగా ప్రతిరోజూ వ్యాయామం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు.

# వాట్సాప్ థీమ్ మార్చుకోవచ్చు




రోజురోజుకూ కొత్త అప్‌డేట్స్‌తో యూజర్లను మరింత మెప్పిస్తున్నది వాట్సాప్. తాజాగా మరో సరికొత్త అప్‌డేట్ ఇవ్వనుంది. గ్రీన్ కలర్‌లో ఎప్పుడూ కనిపించే వాట్సాప్ కలర్‌ను ఈ ఫీచర్‌తో మార్చుకోవచ్చు.

ఇన్నాళ్లు వాట్సాప్‌లో వాల్‌పేపర్ మాత్రమే మార్చుకునే సదుపాయం ఉంది. దానికి బదులు ఇప్పుడు థీమ్ కూడా మార్చుకోవచ్చు. వాల్ పేపర్ మార్చుకుంటే చాటింగ్ డిస్‌ప్లే స్క్రీన్ మాత్రమే కనిపిస్తుంది. దీని కోసం ఫొటో అయినా కలర్ బ్యాక్‌గ్రౌండ్ అయినా పెట్టుకోవచ్చు. ఇప్పుడు థీమ్ చేంజ్ వస్తే థీమ్‌ను బట్టి ఐకాన్‌లలోనూ మార్పును గమనించవచ్చు. అంతేకాదు, దీంతోపాటు వాట్సాప్ స్టిక్కర్లను యాప్‌లోనే ఉండేలా.. అంటే ఈమోజీలలాగే వాడుకునేందుకు వీలుంది. ఇప్పటికే టెస్ట్ వెర్షన్‌లా గ్రీన్ కలర్ థీమ్‌ను విడుదల చేసింది వాట్సాప్.

స్పందనను బట్టి ఆండ్రాయిడ్ వెర్షన్లలోనూ అందించేందుకు కృషి చేస్తున్నది. సోషల్‌మీడియాకు అనుగుణంగా అప్‌డేట్ అవ్వాలనే ఉద్దేశంతో ఇలా థీమ్స్ మార్చుకునే సౌకర్యం కల్పిస్తున్నట్లు వాట్సాప్ వెల్లడించింది.

Printed, Published and Owned by AMULYA PUBLICATION & PRINTERS GRAPHICS HNO 2-19/1, DHARMASAGAR, Thatikayala,Hanumakonda, WARANGAL DIST , Telangana, 506151,Warangal, Telangana, 506151, and Published from H.NO: 2-55/5, Izzath Nagar, WS Colony, Near Ramalayam Temple, Kondapur, Serilingampally, Rangareddy 500084, Telangana State. Editor : Taili Ramakrishna Cell: 8008836669. RNI NO TGTEL/25/A1015,